TPLA1298147
ప-2-2

శ్రీ వేణుగోపాలస్వామినే నమః.

శ్రీరామచరిత్రము.

గ్రంథకర్త్రి:
దేచిరాజు లక్ష్మీనరసమ్మ,

ప్రథమ ముద్రణము: 1,000 ప్రతులు

ప్రకాశకులు:
దేచిరాజు రామారావు,
పాతగుంటూరు.

విధేయ,
నరసమ్మ.

1936 [వెల 8 అణాలు.

విజ్ఞాపనము.

విద్వత్కవిపుంగవులారా! సోదరసోదరీజనంబులారా!

బాలికా బాలకులకు సులభగ్రాహ్యమగు శైలితో "శ్రీరామ చరిత్రము" వ్రాయఁదలఁచి, భగవదనుగ్రహంబున నెట్లో దీనిని రచించితిని. వ్యాకరణ, ఛందశ్శాస్త్రములయందు విశేషానుభవము లేనిదాననయ్యును, శ్రీరామచంద్రమూర్తి యందలి భక్తివలన నిట్లు సాహసించితిని. బుధోత్తములగు మీరిందలి దోషములఁగని పరిహసింపక, క్షమింప వేఁడుచున్నాఁదాన.

అల్పజ్ఞనగు నాచే విరచింపఁబడిన చిన్నిస్తోత్రంబులఁ దిరస్కరింపక, పరమకారుణ్యముతో నామూలాగ్రంబుగఁ బరిశీలించిన కావ్యస్మృతితీర్థ బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రిశర్మగారికిని, గుంటూరునందలి, ఎ. ఇ. యల్. యమ్. కాలేజీలోఁ బ్రధానాంధ్రోపాధ్యాయులుగఁ బెక్కుకాలము పనిచేసిన పండితవరేణ్యులగు బ్రహ్మశ్రీ మతుకుమల్లి సరస్వతీశాస్త్రిగారికిని, కాకినాడలో మెక్లారెన్ హైస్కూలునం దాంధ్రపండితులును బుధోత్తములును నగు బ్రహ్మశ్రీ వింజమూరి వేంకటలక్ష్మీనరసింహారావు పంతులుగారికిని దీని నతిత్వరితముగను, శుద్ధముగను ముద్రిం టకుఁ గడు శ్రద్ధవహించిన బ్రహ్మశ్రీ కర్ణవ రామయ్య పంతులుగారికిని గృతజ్ఞతాపూర్వ శతంబు లాచరించుచున్నాను.

పాతగుంటూరు,
1-11-1930.

ఇట్లు విన్నవించు,
దేచిరాజు లక్ష్మి

పండితాభిప్రాయములు:

అమ్మా! నీచే విరచితమగు రామాయణగ్రంథమును రెండు సంపుటములుగ నా కందఁజేసితివి. నే నామూలాగ్రముగ విమర్శించితిని. ప్రథమప్రయత్నమైన నీ యీకవిత్వమునందు నిర్దుష్టత యుండదు నని తలంచియుండనైతిని. ఇద్ది చాలా సుభాషితమయ్యు నూఁదియూరని యూరుగాయవలె సుహృదయహృదయాహ్లాదకరమై యానందరసమును వెల్లిగొలుపుచున్నది. ఈగ్రంథశైలియందలి మ్రదిమ పండితపామరమానసోల్లాసదాయకము. పారమార్థికమగు భక్తికిని లౌకికమగు నలంకారమునకును బహుభేదము కలదు. చెఱకునకు వంకకలిగియున్నను మాధుర్యమున కొఱయాలపశముగదా! ఇట్టి కవిత్వప్రయత్నమును విరమింపక సాగించుదువుగాత. హీరమణి స్వజన్మస్థితియందు శిలాప్రాయముగ నుండి సానలం దీరినకొలంది నుద్దీప్యమానమై హారమణులకు నాయకమణియై జగద్విఖ్యాతమగుట సుప్రసిద్ధముగదా! సకలభక్తాభీష్టప్రదానబద్ధకంకణుండగు రఘురాముండు తల్లీ! నీవాంఛితముల నిరాతంకముగఁ జెల్లించుఁగాత. నీ యీభక్తిరసభరితమగు కవిత్వమునకుఁ దోడై జగన్నాథుఁ డనుకూలుఁడగుఁగాక. శ్రీరామకటాక్షమున నీవంశంబు తామరతంపరయగుగాత.

మంగళం భవతు. శ్రీ శ్రీ శ్రీ

మతుకుమల్లి సరస్వతీశాస్త్రి.

సోదరీమణీ !

తమరు రచించిన "శ్రీరామ చరిత్రము"ను ఆద్యంతముగఁ బఠించితిని. శైలి మిక్కిలి మనోహరముగ నున్నది. భక్తిరస మందంబు సంపూర్ణముగా వెలయుచున్నది. సులువుగాఁ గవనము సాగినది కాని శ్రమపడి యల్లినజాడ కానరాదు. ఈకృతి నలుదెసల వ్యాపించి శ్రీరామప్రసాదమునకుఁ బాత్రమై మీ మనఃఖేదములఁ దొలఁగించి శాంతి నెలకొల్పి చిరంజీవులనుగా శిశువుల నొసరించి శాశ్వతకీర్తి నాపాదించుఁ గాత మని యాశించుచున్నాఁడను. పరాత్పరుఁడు దీనబంధువు నగు శ్రీరామమూర్తి మీపాల వెలయుఁగాక! ఇంక నిట్టిగ్రంథరత్నముల నొసరించి మీరు స్త్రీలోకమున కత్యంత శ్రేయస్సు నొసంగుదురుగాక ! మీపేరు సత్కవయిత్రుల పట్టికలోఁ దొలుతటి దగుంగాక. శ్రీ శ్రీ శ్రీ

ఇట్లు శ్రేయోభిలాషి.

మ్యునిసిపల్ హైస్కూల్, కడప. } జనమంచి శేషాద్రిశర్మ. ప్రధానాంధ్రోపాధ్యాయుఁడు.

సోదరీ! నమస్కారములు.

మీరు రచించిన "రామశతకము" నామూలాగ్రముగఁ జదివితిని. మీశైలి మనోహరమై లలితపదములచే శోభిల్లుచున్నది. శ్రీరామునియెడ మీకుఁగల యపారభక్తిని వెల్లడించుటయేగాక, పద్యములన్నియుఁ గవయిత్రీమణియొక్క హృదయపావిత్ర్యమును బ్రకటించుచున్నవి. అమ్మా, యీశతకము ప్రకటనయోగ్య మని హృదయపూర్వకముగ వచించుచున్నాను.

చిత్తగించవలెను.

సోదరుఁడు, వింజమూరి వేంకట లక్ష్మీనరసింహారావు.

శ్రీరామ.

చిరంజీవి సౌభాగ్యవతియగు దేచిరాజు లక్ష్మీనరసమ్మ రచించిన శ్రీరామచరిత్రము తేలికమాటలచే రామాయణ మంతయు సంగ్రహముగ నిమిడియుండి చిన్నపిల్లల కైనను తేటతెల్లముగ దెలియునట్లు వెలయుచున్నది. చందురున కొక నూలుపోగనునట్లు భక్తిపరతంత్రబుద్ధిచే రామమూర్తిచరిత్రమెవరి కెట్లుసులభసాధ్యమో అట్లు రచించి ప్రకటించుట యుక్తమే. రాముని మహిమలు ఆది వాల్మీకియు ఆంధ్రవాల్మీకియు నీయిరువురుందప్ప నితరులు పొగడనేర సమర్థులుగారు. కావున విద్యాభిమానులు నీతివిదులునగు బుధవరులీ చిన్ని పొత్తమును బరిశీలించి లోపము లుండిన మన్నించి యీకవయిత్రిని నింకను సద్గ్రంథరచన మొనర్చున ట్లాశీర్వదింత్రుగాక.

ఇట్లు,

గుడిపూడి యిందుమతి.

బిడ్డలస్మృతి.

సీ॥ హా! పరమేశ్వరా! ♦ మా పసిబిడ్డల
నలుపురఁ గోల్పోతి ♦ మిలను మాకుఁ
బాపముచే దుఃఖ♦భారము ప్రాప్తించె
హా! కమలావతీ! ♦ యోకుమారి!
హా! రామచంద్ర! నా ♦ యనుఁగు కుమారకా!
కృష్ణప్రసాద! యో ♦ చిన్నితనయ!
హా! కమలావతీ! ♦ యరవిందముఖులార!
మానసంబున మిమ్ము ♦ మఱువఁజాల

ఆ॥ వె॥ రెండు వత్సరములు ♦ రెండు మాసంబులు
వత్సరములు నాల్గు ♦ వత్సరద్వ
యంబు పెరిగి యాట♦లాడుచుండంగనే
వర్షశతము నిండె ♦ వత్సలార!

తే॥ గీ॥ హరి! దయాంబుధి! శ్రీకృష్ణ! ♦ యార్తరక్ష!
ఇమ్ము బిడ్డలయాత్మల ♦ కెపుడు శాంతి
కలుషములఁదీర్చి సతతముఁ ♦ గావు మనఘ!
పుణ్యలోకంబు లొసఁగుము ♦ భూరికృపను.

ఆ॥ వె॥ పరమపురుష వరద ♦ బాలు విద్యాసాగ
రాఖ్యునైన దయఁ జి♦రాయు వొసఁగి
సాధుశీలు, భక్తు, ♦ సద్యశోవంతు, సౌ
ఖ్యాత్ముఁ జేసి సాకు♦మయ్య సతము.

కేదారగౌళ.

దీవించెదను నిన్ను । దీర్ఘాయుష్మంతునిగా । భావము రంజిల్ల । పరిపరివిధముల ॥ దీ ॥

శ్రీరస్తువిజయోస్తు । భూరిసౌఖ్యమస్తు । చింతితసర్వార్థ సిద్ధిర స్తటంచు । ఆరోగ్యమస్తు ని।త్యానందమ స్తనుచు।నఖిల పీడాపరి।హారో స్తనుచు సదా ॥ దీ ॥

సంగీతసాహిత్య । సకలకళారహ । స్వ్యా[illegible]విచక్షణసిద్ధి ర స్తనుచు। మాంగళికరదేశ మాతృభక్తిర స్తనుచు।మానసనీయ। సుగుణ।మాణిక్య మ స్తనుచు ॥ దీ ॥

ధైర్యసౌందర్యచా।తుర్యసాహసౌదార్య। శౌర్యగాం భీర్యసు।వీర్యమ స్తనుచు ఆర్యవినుతబృహ।స్పతితుల్యమతిక స్త టనుచు లక్ష్మీనర।సాంబాకుమార నే ॥ దీ ॥

లాలితగుణశీల। లక్ష్మీనరసమ్మను।వాలాయమానంద। వార్ధిఁదేలింపుచూ।మేలిగానంబులుమెఱయకపిలుని। ధురిపుని జోలి మెలగు మటంచు। చాలా బోధించుచు ॥ దీ ॥

ఇష్టార్థఫలదుఁడౌ।నిందుముఖీనుతుఁడౌ।యీశునిసత్కృపా వృష్టిచే నలరి।తుష్టిపుష్టియుగల్గి శిష్టాచార మొఱంగి। అష్టైశ్వ ర్యములంది యానందింపు మటంచు ॥దీవించెద॥

సు ర ట.

శుభము గలుగు నెపుడూ బాలక । శుభము గలుగు నెపుడూ॥

అభయమొసగి పరమాత్ముఁడు నీపై। శుభదృష్టులు ప్రసరింపుచు కూర్మిని। నుభయకులంబుల। నుద్ధరింపదగు। నుత్తమ వర్తన। మొసగెడు నీకూ ॥శుభము కలుగు నెపుడూ॥

2 చిరతరాయురారోగ్య భాగ్యములు। సుసుచిరసుఖములు। శుద్ధజ్ఞానము కరుణామది గజవరదు డొసంగుత। సగుణవిద్యా।సాగర నీకూ॥ శుభము॥

3 మేలుగ విద్యా।సాగరవిద్యా।లోలుని సూనృతశీలుని। సద్గుణ।జాలునిగా దీవించెద కూర్మిని। వాలాయము కడు। వర్ధిలుమయ్యా ॥శుభము॥

4 సాధుశీల లక్ష్మీనరసమ్మకు। సంతసముగ।నీతండ్రిరీతిగా। శాంతమతివి ధర్మాత్ముఁడవౌచును। సాధుహితంబుగ। చరియింపగదే ॥శుభము॥

5 ఇందుమతీనుతుడగు జగదీశుని। డెందంబున నేమారక భక్తిని। పొందుగ గొలుచుచు। భూరిసౌఖ్యములు। జెంది చెలగు మహా।నందముమీఱా ॥శుభము॥

శ్రీ

వేణుగోపాలస్వామినే నమః.

శ్రీరామచరిత్రము.

బాలకాండము.

శ్రీరమణీమనఃకుముద
శీతమయూఖ! ఫణీంద్రతల్పకా!
చారుయశోవిశాల! దర
చక్రగదాధర! లోకరక్షకా!
వారిజసంభవాద్యమర
వందిత! దారితదైత్యనాయకా!
భూరికృపాలవాల! మణి
భూషణభూషిత! నీకు మ్రొక్కెదన్. 1

ఉ॥ వారిదనీలదేహ! ఖగ ♦ వాహన! కాంచనచేలశోభితా!
నారదగానలోల! కరి ♦ నాథశరణ్య! భవాబ్ధిపోత! గుం
టూరు పురీవిహార! కమ ♦ లోదర! భక్తజనాళిపోషకా!
సారసనేత్ర! నిన్ను మది ♦ సన్నుతిఁ జేసెదఁ గావు మీకృతిన్.

క॥ వందనము దేవకీసుత !
సుందర చరణారవింద ! ♦ శుభగుణసాంద్రా !
మందరధర ! నామనమున
సందేహము లేక నిలిచి ♦ జయమొసఁగు కృష్ణ. 3

క॥ తల్లీ ! పద్మజురాణీ !
చల్లనిదయ నెపుడు నాకుఁ ♦ జతురతఁ గోర్కుల్
సల్లలితంబుగ నొసఁగుమి
యుల్లంబున నిన్నుఁ గొలుతు ♦ నున్నత భక్తిన్. 4

తే॥ గీ॥ విఘ్నములఁ బాఱఁదోలు మో ♦ విఘ్ననాథ !
శంకరతనూజ ! సుగుణాఢ్య ! ♦ చంద్రవర్ణ !
వామనాకార ! సురనుత ! ♦ భక్తవరద !
ప్రమథగణనాథ ! నిను మదిఁ ♦ బ్రస్తుతింతు. 5

తే॥ గీ॥ శాంతశీలు, సదాచారు, ♦ సత్యభాషు,
నన్యకాంతాసహోదరుఁడు, ♦ సదయహృదయు,
నామనోనాథు పదనళినముల నెపుడు
సన్నుతింతు మదీయ హృ ♦ త్సారసమున. 6

సీ॥ వనజాసనోపము ♦ వాల్మీకి, నాగమ
విదుని బారాశర్యు ♦ విబుధవంద్యు
వివిధ శాస్త్రజ్ఞాన ♦ విఖ్యాతు భారవిఁ
గవికుల శేఖరుఁ ♦ గాళిదాసు
నున్నతాశయశీలు ♦ నన్నపార్యు మహాత్ముఁ
దిక్కన కవినాథు ♦ ధీసనాథు

విమల యశోధను ♦ విజ్ఞాన భూషణు
బమ్మెర పోతన ♦ భక్తవర్యుఁ

తే॥ గీ॥ బరమ కవిముఖ్యు సత్ప్రఖ్యు ♦ భాస్కరాఖ్యు
సరస వాక్ప్రౌఢిమంబుకై ♦ సన్నుతించి
విమల కవితాధురీణులై ♦ వెలయు మొల్ల
వెంగమాంబాది సతులను ♦ వినుతిఁజేతు. 7

తే॥ గీ॥ అరసి మృదుభాషణముల న ♦ న్నాదరించి
సందియంబులఁ దీర్చిచి ♦ సమ్మద మిడు
వందనీయను గవయిత్రి ♦ నిందుమతిని
బరమ సాధ్వీమతల్లినిఁ ♦ బ్రస్తుతింతు. 8

ఆ॥ వె॥ వందనములు మీకుఁ ♦ బండితోత్తములార!
శాస్త్రముల నెఱుంగఁ ♦ జక్రియందు
భక్తికతన దీని ♦ వ్రాయఁబూనితి దయ
నెన్నవలదు తప్పు ♦ లన్నలార! 9

షష్ఠ్యంతములు.

క॥ నరసఖునకు స్మితముఖునకుఁ
గరిరక్షణతత్పరునకు ♦ ఖగగమనునకున్
సురనాయకవందితునకుఁ
గరుణాభరణునకుఁ గంస ♦ గర్వహరునకున్. 10

క॥ పంచజనదనుజహరునకుఁ
బంచాయుధజనకునకుఁ బ్ర♦పంచమయునకున్

బంచాననవిక్రమునకుఁ
బంచాననవందితునకుఁ ♦ బరమాత్మునకున్. 11

క॥ నారాశి గర్వహరునకు
నారసనాభునకు సత్య ♦ సంకల్పునకున్
క్షీరాంబుధి శయనునకును
వారిదవర్ణునకు వనజ♦భవజనకునకున్. 12

క॥ మురహరునకు బుధనుతునకు
సరసగుణాఢ్యునకు శంఖ♦చక్రధరునకున్
శరధిసుతావల్లభునకు
సరసిజనయనునకు నిగమ ♦ సంచారునకున్. 13

క॥ గోవర్ధనధరునకు భ
క్తావనునకు సర్పరాజ ♦ దర్పహరునకున్
దావానలభక్షణునకుఁ
బావనచరితునకు భువన♦పరిపాలునకున్. 14

క॥ గోపవధూప్రియతమునకు
గోపాధిపనందనునకు ♦ గురుతేజునకున్
గోపార్భకమిత్రునకును
గోపకవరదునకు వేణు♦గోపాలునకున్. 15

వ॥ సమర్పణంబుగా నా యొనర్పంబూనిన శ్రీరామచరిత్రం
బునకుఁ గథాక్రమం బెట్టిదనిన. 16

కథాప్రారంభము

క॥ సరయూనదీతటంబున
వర కోసలదేశమందు ♦ వర్ణిత మగుచున్
బరిహసితామరపురమై
ధరణి నయోధ్యానగరము ♦ దనరుచు నుండున్. 17

క॥ మనురాజనిర్మితంబై
ధననాథపురమును మించి ♦ ధనసంపదలన్
దినకరవంశమహీశుల
కనవరతము రాజధాని♦యై విలసిల్లున్. 18

సీ॥ వరవప్రగోపుర ♦ ప్రాకారములతోడ
ఘన సౌధమాణిక్య ♦ కాంతితోడ
కార్తికవిలసిత ♦ మండపంబులతోడఁ
బచ్చలతోరణ ♦ పంక్తితోడఁ
బల్లవమంజరీ ♦ ఫలవృక్షములతోడ
నలరారు ప్రమదావ ♦ నాళితోడ
ధనరత్నకాంచన ♦ ధాన్యరాసులతోడ
రాజిత రథవాజి ♦ రాజితోడ

తే॥ గీ॥ శైలసన్నిభవారణ ♦ చయముతోడ
బాహుబలయుతులగు శూర ♦ భటులతోడ
ఘనయశోయుక్తమగు మంత్రి ♦ గణముతోడ
సరససద్గుణ సుందరీ ♦ జనముతోడ. 19

తే॥ గీ॥ వేదపాండితిఁ గను విప్ర♦వితతితోడ
ధర్మరతులగు క్షత్రియో♦త్తములతోడఁ
కలిమి నలరారు వైశ్యపుం♦గవులతోడ
సాధుమానసులగు శూద్ర♦జనులతోడ. 20

తే॥ గీ॥ కరము భాసిల్లుచుండె నా♦పురవరంబు
మూఁడుయోజనముల వెడ♦ల్పునను దనరి
పొడవు పండ్రెండు యోజనం♦బులుగ నొప్పు
నమ్మహాపట్టణము నేలె♦నజసుతుండు. 21

సీ॥ ఆరాజుసంపద♦నలకాధిపునిబోలు
నతులధీరత హాట♦కాద్రిఁబోలు
వసుధాభరక్షమఁ♦బన్నగేంద్రునిబోలు
ఘనతేజమునఁ బ్రభా♦కరునిబోలు
నలఘుశౌర్యంబున♦నమరనాథునిబోలు
గురునీతి నిర్జర♦గురునిబోలు
ధర్మప్రియంబున♦ధర్మదేవతఁబోలు
దాతృత్వమున బలి♦దైత్యుఁబోలు

తే॥ గీ॥ సకలప్రాణులఁ దనప్రాణ♦సములుగాను
దలఁచు ననిశంబు సత్యంబుఁ♦దప్పఁ డహహ
సకలరాజన్య సజ్జన♦సన్నుతుండు
ధర్మనిరతుండు దశరథ♦ధరణివిభుఁడు. 22

వ॥ ఇట్లుమహైశ్వర్యశోభితుండైనయమ్మహీనాథుండుకౌసల్యా, కైకేయీ, సుమిత్రాభిధానముల మించు కళత్రత్రయం

బుతో నానందించుచు, సమస్తజనంబులును సంతుష్టమాన సులై తన్నుఁగొలువఁ గోసలరాజ్యంబు నేలుచుఁ బెద్ద కాలంబు సంతానహీనుండై చింతాకులితమానసుండై యొక్కనాఁడు కులగురుండైన వసిష్ఠమునీంద్రునితో నాలోచించి, ఋశ్యశృంగమునినాథు రావించి, తనమనోరథంబు నెఱింగించి, యత్తపోధనుచే ననుజ్ఞాతుండై విధ్యుక్తంబుగ నశ్వమేధయాగంబును, బుత్రకామేష్టియు నాచరించె నాసమయంబున. 23

సీ॥ రావణుండను నొక్క ♦ రాక్షసనాథుండు
బ్రహ్మావరంబునఁ ♦ బ్రబలుఁడగుచు
నమరసమూహంబు ♦ ననుదినంబును బలు
విధముల బాధింప ♦ వేఁగలేక
వనజాసనుని గూడి ♦ వైకుంఠమున కేగి
భక్తవత్సలుఁ గాంచి ♦ ప్రణుతిఁజేసి
దీనశరణ్యా! యో ♦ దేవ! పరంధామ!
వైజయంతీధర! ♦ పరమపురుష!

తే॥ గీ॥ ఖలనిశాచరగర్వాంధ ♦ కారమిత్ర!
తామరసనేత్ర! పాపల♦తాలవిత్ర!
నీలగళమిత్ర! కోమల ♦ నీలగాత్ర!
కమలభవనుతిపాత్ర! జ ♦ గత్పవిత్ర! 24

మత్తకోకిల.

శ్రీరమారమణీ మనోహర! ♦ శేషతల్ప! పరాత్పరా!
వారిజోదర! కంబుకంధర! ♦ భానుతేజ! కృపాకరా!

సారసానన! భక్తపాలన! ♦ శంఖచక్రగదాధరా!
క్షీరసాగరఖేల! కాంచన ♦ చేల! నీకృపఁ జూపుమా. 25

తే॥ గీ॥ అని నుతించుచు శ్రమముల ♦ హరికిఁ దెలుప;
నార్తరక్షణతత్పరుం ♦ డనియె నిట్లు
భూతలంబున దశరథ ♦ భూవరేణ్యు
గర్భమునఁ బుట్టి రావణు ♦ గర్వ మడఁతు.

సీ॥ మీయంశముల నిఁక ♦ మేదినీతలమున
వీరులఁ బెక్కండ్ర ♦ వృక్షచరులఁ
బుట్టింపుఁ డనుచు న ♦ ప్పురుషోత్తముం డాన
తీయ సంతోషించి ♦ దివిజగణము
శ్రీరమావరున కా ♦ శ్రితజనవరదున
కతిభక్తిఁ బ్రణమిల్లి ♦ యరిగి పిదపఁ
దమయంశముల నిలఁ ♦ దరుచరానీకమున్
బుట్టించి, రంత నా ♦ భూవరునకుఁ

తే॥ గీ॥ పావకుఁడు ప్రీతి విప్రరూ♦పమున వచ్చి
పసిఁడిగిండియతో నిచ్చెఁ ♦ బాయసమును
దాని నారాజు నిజతలో♦దరుల కొసఁగ
నారగించిరి వారలు ♦ హర్ష మలర. 27

సీ॥ కాంతలు మువ్వురు ♦ గర్భముల్ దాల్చిరి
మనమున నుప్పొంగ ♦ మనుజవిభుఁడు
నవమాసములు నిండ ♦ నారీత్రయమునకు
సుతు లుదయించిరి ♦ శుభదినములఁ

జక్రి జనింపఁగ ♦ సకలలోకంబులు
హర్షించె నంత నా ♦ యవనివిభుఁడు
ప్రేమాంతరంగుఁడై ♦ రామభరతలక్ష్మ
ణాఖ్యశత్రుఘ్నులు ♦ నని సుతులకు

తే॥ గీ॥ నామకరణముఁ జేసె జ♦నతతి పొగడ
దానములఁ దృప్తి నొందుచు ♦ ధరణిసురులు
బాలురకుఁ జాలఁ బ్రీతి దీ♦వన లొసఁగిరి
తల్లు లనురాగమునఁ బెంచి ♦ రుల్ల మలర. 28

సీ॥ అర్కప్రకాశులై ♦ యారాజపుత్రులు
మహి ననుదినవర్ధ♦మాను లగుచు
నాడుచుఁ బ్రీతితో ♦ ననిశంబు సోదరుల్
కలహంబు లాడక ♦ కలిసియుండి
సుగుణగణంబుచే ♦ శోభిల్లి విద్యుక్త
సంస్కారములు పొంది ♦ జగమునఁ గల
సకల శాస్త్రంబులు ♦ సాము ధనుర్వేద
మశ్వ గజారోహ ♦ ణాది రాజ

తే॥ గీ॥ విద్యలను నేర్చి గురుభక్తి ♦ వెలసి ధర్మ
నిరతులై సంచరించెడు ♦ నిజకుమార
శేఖరులఁ గాంచి యధిపుఁడు ♦ చిత్తమందు
సంతసిల్లుచుఁ గాలంబు ♦ జరపుచుండె. 29

సీ॥ కువలయాధీశుండు ♦ కొలువుండ నాకార
మూని వెల్గెడు శత్రు ♦ లోయనంగ

నలరు తపశ్శాలి ♦ యైన విశ్వామిత్రుఁ
డరుదేర నారాజు ♦ హర్షమొంది
భవదీయ పదరజ ♦ స్స్పర్శంబుచే నేఁడు
ధన్యుండ నైతి నో ♦ తాపసేంద్ర!
మీరాక కెయ్యది ♦ కారణమో తెల్పుఁ
డీరాజ్య మైన నే ♦ నిచ్చువాఁడ

తే॥ గీ॥ ననఁగ మోదము నొంది సం♦యమి వచించె
తాటకాత్మజుల్ గల రిల ♦ దనుజవిభులు
వారివలనఁ గ్రతువులకు ♦ బాధ గలిగె
నంపు శ్రీరాము మఖరక్ష♦ణార్థ మనుచు.

తే॥ గీ॥ వానిపలుకుల కులికి య♦మ్మనుజ విభుఁడు
తాపసోత్తమ! రాముఁ డా ♦ దైత్యపతుల
నెదిరి పోరాడఁజాలని ♦ యీడు వాఁడె
యసురవీరులఁ గూల్తు న ♦ న్నంపు మనియె. 31

తే॥ గీ॥ దశరథుని గని కోపించి ♦ తపసి వల్కె—
సత్యసంధుఁడ వని నిన్ను ♦ జగమునందు
వినుటచేఁ జెప్పితిని గాని ♦ వేగ యిఁకను
మరలెదనుటెమ్ము భూనాథ ♦ మాట లేల? 32

తే॥ గీ॥ యతివరేణ్యుని నుడువుల ♦ కానృపాలుఁ
డతిభయము నొంది బాలకు ♦ నంపలేక
కీఁడు వాటిల్లు ననుచు దుః♦ఖించుచుండ
క్షితిపతిని గాంచి పలికె వ♦సిష్ఠమౌని. 33

సీ॥ రాజేంద్ర! భయమేల ? ♦ రాముని౯ బంపుము
కుశికనందను౯ డస్త్ర♦కోవిదుండు
దివ్యాస్త్రముల నొంది ♦ దివిజవైరుల౯ దున్మించి
నీ సుతు౯ డరుదెంచు ♦ నిజము, రాము
నంపవేనియు మాని ♦ యాగ్రహించి శపించు,
నాడితప్పినదోష ♦ మధిప! కల్గు
నని యుపదేశింప ♦ నవనీశు౯ డంతట
రామలక్ష్మణులను ♦ ప్రేమ౯ బిలిచి

తే॥ గీ॥ బాహువుల౯ జేర్చి సంయమి♦పలుకు౯ దెలిపి
రామ! యేగెదె? యనిన హ♦ర్షంబు నొందె;
నన్నతో నేగు లక్ష్మణా! ♦ యన౯గ౯ బొంగె
నంత యతి కప్పగించె ♦ ఱే౯ డాత్మజులను. 34

సీ॥ తాపసవర్యుండు ♦ దాశరథుల౯ గొని
పరమహర్షంబున ♦ బయలుదేరి
పరమపావనియగు ♦ భాగీరథిని దాటి
యుగ్రాటవిని జొచ్చి ♦ యుగ్రరూప
యగు తాటకను గాంచి ♦ యతివను జంపుట
ధర్మంబు గా దని ♦ తడయుచున్న
దశరథనందను ♦ దయ నవలోకించి
గాధేయు౯ డిట్లనె౯ ♦ గరుణ౯ జూప

తే॥గీ॥ నీ నిశాచరి తగదయ్య ♦ యినకులేశ!
యనిన సంయమిపలుకుల ♦ నాలకించి

వేగ శ్రీరామచంద్రుఁడు ♦ వింటి నెత్తి
సాయకంబుల నసురను ♦ సంహరించె. 35

క॥ మునినాథుఁడు శ్రీరాముని
ఘనబాహుబలంబుఁ గాంచి ♦ కౌతుకమతియై
దనుజేంద్రభీకరములగు
తన దివ్యాస్త్రముల నొసఁగె ♦ దైత్యహరునకున్. 36

వ॥ పిమ్మట నా రవికులదీపకులం దన నివాసంబైన సిద్ధాశ్రమంబునకుఁ గొనిపోయి యచ్చటి మౌనులకు, సహస్రగజ సమానబలయగు తాటక మరణవృత్తాంతంబుఁ దెలిపి, మఖరక్షణంబునకు రామలక్ష్మణులను నియోగించి తాను సవనదీక్షితుండయ్యె. రామలక్ష్మణులు ధనుర్ధరులై కాపాడుచుండ నిర్విఘ్నంబుగ నైదుదివసంబులు గడచె. నాఱవనాఁటిరాత్రి మారీచ సుబాహులు నిశాచర సమూహంబుతో వ్యోమమార్గంబున నరుదెంచి రుధిరవర్షంబుఁ గురియింప.37

సీ॥ అర్కవంశోత్తముఁ ♦ డైన శ్రీరాముఁ డా
కర్కశదేహులఁ ♦ గాంచి వేగ
యనుజుఁడు తోడుగా ♦ నఖిలదానవులపై
నిశితాస్త్రముల నేసి ♦ నేలఁ గూల్చి
యొక్కశరమున మహాంబుధిఁ బడవైచె
నీచుఁడౌ మారీచు ♦ నేర్పుమీఱఁ
గ్రూరకర్ముఁ సుబాహుఁ ♦ గుటిలు వక్షంబున
ఘోరబాణము నేసి ♦ కూల్చె ధరణి

తే॥ గీ॥ నసురసంహారమును గని ♦ యచటి మునులు
ప్రేమతో నుతియించి ర♦వ్వీరవరుల
గగనమందును దివిజులు ♦ ఘనులఁ బొగడి
కుసుమవర్షంబుఁ గురిసిరి ♦ కూర్మితోడ. 38

వ॥ అంత నా విశ్వామిత్రుండు హర్షపరిప్లుతాంతరంగుండై మిథిలేశ్వరుండైన జనకు నింటఁగల శివకార్ముకంబును రామచంద్రునకుఁ జూప నిశ్చితుండై దాశరథులం దోడ్కొని పయనంబై, శోణా గంగాది ఘనప్రవాహంబులు గడచి మిథిలను సమీపింప నచ్చట నొకరమ్యాశ్రమంబు కానఁబడియె. అత్తపోవనంబు జనరహితంబై యుండఁ గతం బెయ్యది యని రామచంద్రుం డడుగఁ గౌశికుం డిట్లనియె.

క॥ గౌతమునితపోవన మిది
యాతనిసతి కలుషచిత్త ♦ యై చరియింపన్
గౌతముఁ డాగ్రహమున నా
నాతిని శపియించి వెడలె ♦ నాఁడు మొదలుగన్. 40

తే॥ గీ॥ పాడువడియె నివసిన మా♦పడఁతి యిచట
నొరులదృష్టికిఁ గనరాక ♦ యుర్విఁ బండి
వాయుభక్షణియై యుండె, ♦ వనిత కిపుడు
శాపమును బాపు మీవటఁ ♦ జనుద మనుచు. 41

తే॥ గీ॥ రాఘవులతోడ నమ్ముని♦ రాజు గౌత
మాశ్రమముఁ జేరఁ గరుణార♦సాబ్ధియైన
రాముకృప శాపమును బాసి ♦ రమణి లేచి
పరమపావను నుతియించె ♦ భక్తి మీఱ. 42

శా॥ ఆకర్ణాంతవిశాలనేత్రములతో ♦ నర్కప్రకాశంబుతో
రాకాచంద్రునిఁబోలు నెమ్మొగముతో ♦ రాజిల్లుహారాళితో
శ్రీకారంబులఁబోలు కర్ణములతో ♦ శృంగారరూపంబుతో
నా కీవేళనుగానవచ్చుకమలా♦నాథున్ బ్రశంసించెదన్. 43

ఉ॥ నల్లనిదేహకాంతి రత♦నాలకిరీటము హేమచేలమున్
జల్లనిచూపులున్ గమల ♦ శార్ఙ్గగదాదరచక్రహస్తముల్
ఉల్లమునం గృపారసము ♦ నొప్పఁగ భక్తులఁబ్రోచునిన్ను నే
నెల్లపుడున్ మదిన్ దలఁచి ♦ యేమరకే శరణంబు వేఁడెదన్.

మత్త॥ నిన్ను దానవభంజనుం డని ♦ నిశ్చయించితి నామదిన్
బన్నగాధిపశాయి! కేశవ! ♦ పంకజాప్తకులోత్తమా!
పన్నగాశన వాహనా! గజ♦పాలనా! మునిపోషణా!
సన్నుతాంఘ్రిసరోజ నాకలు♦షంబుఁ దీఱిచి కావుమా. 45

సీ॥ ప్రహ్లాదరక్షక! ♦ పరమాత్మ! వైకుంఠ!
యఖిలభూతాత్మక! ♦ యాదిపురుష!
మధువైరి! హరి! యవా ♦ ఙ్మానసగోచర!
యాదిమునీశ్వరు ♦ లగు సనంద
నాదులైనను నీ గు ♦ ణాళి యిట్టి దటంచు!
వినుతింపఁ జాలరు ♦ విశ్వరూప!
యతివను ఖలచిత్త ♦ నజ్ఞానిని నగు నేఁ
గొనియాడ నేర్తునే ♦ వనధిశయన!

తే॥ గీ॥ వేదవీథీవిహార! యో ♦ విమలశీల!
యఘవిదూర! మునీంద్రహృ ♦ దబ్జవాస!

చిత్రమహిమాఢ్య! శ్రీవత్స ♦ చిహ్నవక్ష!
కీర్తిలక్ష్మీసనాథ! సా♦కేతనాథ! 46

క॥ హరిహరియని యఱువఁగనే
హరియింపవు జనులకలుష ♦ మనయము వారల్,
దురితము లోనరింపక నిను
పరితాపంబున భజింపఁ ♦ బాపుదు వఘమున్. 47

క॥ ధర్మపథంబును దప్పక
నిర్మలమతులై భజించు ♦ నీభక్తాళిన్
గూర్మిని గాతువు సతతము
ధర్మప్రియ! భక్తలోల! ♦ దశరథపుత్రా! 48

తే॥ గీ॥ సకలభూతాళియెడఁ బ్రీతి ♦ శాంతగుణము
నిండుమతి త్యాగమును మనో ♦ నిగ్రహంబు
ధర్మసంస్థాపనాదర♦త్వంబుఁ గలిగి
భక్తి నినుఁ గొల్చువారలే ♦ భక్తు లనఘ! 49

తే॥ గీ॥ ఆగ్రహ, మతృప్తి, లోభ, మ♦దాంధతలును,
స్వార్థచింతన, నిర్దయ, ♦ సాధునింద,
దంభగుణమును గలిగి నిన్ ♦ దలఁచునరుల
భక్తు లనఁ జెల్లునే భువిఁ ♦ బరమపురుష. 50

క॥ ధర్మమయుండవు నీ విల
ధర్మము నశియించునపుడు ♦ దైత్యాంశజులన్
ధర్మవిహీనులఁ దునుమను
ధర్మము స్థాపింపఁ దనువుఁ ♦ దాల్తువు రామా! 51

వ॥ అనుచు నహల్య భక్తిపరవశయై యమ్మహామహునిఁ
బెక్కువిధంబులఁ గీర్తించుచుండ నీవృత్తాంతంబును యో
గదృష్టినెఱింగి గౌతముం డచటి కరుదెంచి సతీసమేతుండై
రామలక్ష్మణుల కర్ఘ్యపాద్యాదుల నొసంగి సత్కరించె;
నంత నాదినకరాన్వయప్రదీపకులు మునిదంపతులకుఁ
బ్రణామంబు లొనరించి సగౌరవంబుగ వీడ్కొని గాధే
యునితో మిథిల కరిగి. 52

సీ॥ రమణీయ సౌధముల్ ♦ రత్నగోపురములు
భూరివీధులు సార ♦ వారిపూరి
తంబులై విలసిల్లు ♦ నంబుజాకరములు
నున్నతరథములు ♦ నుపవనములు
శైలంబు లనఁదగు ♦ సామజంబులు కడు
సుందరాశ్వంబులు ♦ శూరభటులు
సకలశాస్త్రంబులఁ ♦ జదువు విప్రోత్తము
లరిభయంకరులగు ♦ నవనిపతులు

తే॥ గీ॥ బహుళసంపద నలరారు ♦ వైశ్యవరులు
సుగుణసంపన్నులై యొప్పు ♦ శూద్రజనులు
పతియె దైవంబుగా నెంచు ♦ భామినులును
గలిగి శోభిల్లుచున్న యా ♦ ఘనపురమును. 53

క॥ కనుగొని యానందంబున
జనకమహీనాథు కడకుఁ ♦ జన, భూపతి యా
దినకరకులశేఖరులను
మునివర్యుని గాంచి యధిక ♦ మోదము నొందెన్. 54

తే॥ గీ॥ అర్ఘ్యపాద్యాదు లొసంగి యో♦యతివరేణ్య!
దినకరనిశాకరులవలెఁ ♦ దేజరిల్లు
నిమ్మహాత్ములు లెవ్వరో ♦ యింపుమీఱ
నానతీయుము వినఁ గోర్కె ♦ యతిశయించె. 55

క॥ అని యడుగఁగ మౌనీంద్రుఁడు
మనుజాధిప! వినుము వీరు ♦ మనువంశభవుల్
దనుజులఁ బోరిగొని, పురహర
ధనువును జూడంగ నిటకు ♦ దయచేసి రనన్. 56

సీ॥ క్షితినాథుఁ డిట్లు వ♦చించె నమ్మౌనితో
ముచ్చు జన్నము సేయఁ ♦ బూని నేను
బుడమి దున్నుచునుండ ♦ భూమిజుం దొక బాలి
కామణి కాన్పింపఁ ♦ గనుఁ బ్రియమున
సీతాభిధానంబు ♦ సేసి యాబాలను
బోషించి పిదప మా ♦ పూర్వజుండైన
దేవరాతుండను ♦ ధీమంతునకు శివుం
డిచ్చిన యావిల్లు ♦ నెక్కువెట్టి

తే॥ గీ॥ ఘోరవర్యన కేను గు♦మారి నిత్తు
నంచుఁ దెలుప మహీవల♦యాధిపతులు
వచ్చి విల్లెత్తఁజాలక ♦ వాంఛవీడి
చని రటంచును జూప నా♦ధనువు నంత. 57

క॥ రాముఁడు దనుజవిరాముం
డామహనీయునియనుజ్ఞ నొంది ♦ హర్షాన్వితుఁడై

కోమలహస్తముతో నా
కామహరునిధనువు నెత్తెఁ ♦ గా నది విఱిఁగెన్. 58

క॥ పురహరుచాపము విఱుఁగఁగ
వరఘోషము కలిగె నపుడు ♦ వసుధ వడంకెన్
గిరులన్నియుం జలించెను
నరులెల్లరు భీతులైరి ♦ నాఁ డా సభలోన్. 59

సీ॥ ఇంద్రనీలచ్ఛాయ ♦ నెసఁగు దేహమువాని
సిరి కాటపట్టైన ♦ యురమువానిఁ
బుండరీకంబులఁ ♦ బోలు కన్నులవానిఁ
జంద్రమండలనిభా ♦ స్యంబువానిఁ
గమనీయ శోభిత ♦ కనకచేలమువాని
నూర్ధ్వపుండ్రంబుల ♦ నొప్పువాని
వైడూర్యమణియుత ♦ వరకిరీటమువాని
రమణీయ రత్నహా ♦ రములవాని

తే॥ గీ॥ జనకసుత గాంచి హర్షించె ♦ స్వాంతమందు
నాయభీష్ట మీడేరె నీ ♦ నాటి కనుచు
జనకభూపతి కడు సంత ♦ సమునఁ బొంగి
వేదవంద్యుఁ బరాత్పరు ♦ వినుతిఁ జేసె. 60

వ॥ అనంతర మీశుభోదంతంబును దశరథావనీశునకు విన్న
వించి తోడ్కొనిరాఁ దన మంత్రుల ననుప వార లయోధ్య
కరిగి, పుత్త్రుల రాకకు నిరీక్షించుచున్న యమ్మహీపాలున
కీశుభవార్త నెఱింగింప, హర్షపరిప్లుతాంతరంగుండై యాస

చిరోత్తములను సత్కరించి, సకలబాంధవభృత్యామాత్య
పురోహిత సమేతుండై మిధిలాపురంబున కరుదేర. 61

సీ॥ జనకభూమీశుండు ♦ సంతోషమున నెదు
రేగి తోడ్తెచ్చెం దా ♦ నినకు లేసు
దశరథభూపతి ♦ తనయులం గనుంగొని
యానందమునం బొంగి ♦ యతివరేణ్యు
వినుతించె నంతట ♦ విబుధు లేర్పఱచిన
శుభదినంబున సీత ♦ సుజనవినుత
నారామునకు నమ♦లాత్ముండౌ సౌమిత్రి
కూర్మిళయను తన ♦ కూర్మిసుతను

తే॥ గీ॥ దన సహోదరుతనయుల ♦ ధన్యమతుల
మాండవీ శ్రుతకీర్తుల ♦ నిండువేడ్క
భరతశత్రుఘ్నులకు నిచ్చి ♦ పరిణయములు
వసుమతీధవుం డొనరించె ♦ వైభవముగ. 62

తే॥ గీ॥ మంగళధ్వానములు మహి ♦ మాఱుమోగె
వేదఘోషంబు మిన్నంటె ♦ విప్రవర్యు
లావధూవరులకును నా♦శీస్య మిడిరి
దానములం దృప్తి నొందిరి రా ♦ ఘరాజనము. 63

తే॥ గీ॥ దశరథాత్మజులకుం దన ♦ తనయలకును
నవనిధవుం డిచ్చెం బ్రీతి ది♦వ్యాంబరముల
రత్నభూషణ, గజ, వాజి, ♦ రథగణముల
దాసదాసీజనంబులం ♦ దగినరీతి. 64

తే॥ గీ॥ అమ్మహోత్సవ మీరీతి • నైన పిదపఁ
గూర్మితోఁ గౌశికుఁడు రఘు•కుంజరులను
జనకరాజేంద్రు వీడ్కొని • చనియె విపిన
భూములకు నంతఁ గోసల•భూవరుఁడును. 65

క॥ జనకమహీశుని వీడ్కొని
వనితారత్నములఁ గూడి • వరపుత్త్రులు రాఁ
దన రాజ్యమునకు నెడలెను
మనమున ముదమలర నంత • మార్గమునఁదుమున్. 66

క॥ మునియగు భార్గవరాముఁడు
జననాథుండైన రాము • శౌర్యముఁ జూడన్
ఘనకౌతుక మొప్పఁగ నా
తని కడ్డము వచ్చి నిలిచి • తగ నిట్లనియెన్. 67

క॥ హరుచాపము విఱిచితి వని
పరమాశ్చర్యముగఁ బ్రజలు • ప్రస్తుతిఁ జేయన్
ధరణిని విని వచ్చితి నీ
హరిచాపము నెక్కువెట్టు • మవనీశసుతా. 68

ఆ॥ వె॥ శివునిధనువుకంటె • శ్రేష్ఠము నాచాప
మసురవైరిదత్త • మధిప! దీని
నెక్కువెట్టి చూపు • మిపుడు నీ భుజవీర్య
మనఁగ భీతుఁడవొ • నఁజనుతుండు. 69

సీ॥ పరశురామునిఘోర•భాషణంబుల కాగ్ర
హించి శ్రీరాముఁ డా • శ్రీశధనువు

నవలీల నాతని ♦ హస్తమునుండి కై
కొని యెక్కువెట్టితో ♦ మునివతంస!
నిను వధించిన దోష ♦ మని జంకుచున్నాఁడ
వైష్ణవశర మిది ♦ వ్యర్థముగదు
మరలదు గాన నీ ♦ చరణద్వయంబును
దెగటార్తు ననఁగ ని♦స్తేజుఁ డగుచు

తే॥ గీ॥ భార్గవుఁడు వల్కె నీరీతిఁ ♦ భార్గవేంద్ర!
చరణయుగము ఖండించిన ♦ సంచరింపఁ
జాల నా పుణ్యలోకముల్ ♦ గూలనేయు
మనఁగ నాక్రీతి గావించె ♦ నర్కకులుఁడు. 70

మ. అనఘా! నీవుమదీయచాపము ననా♦యాసంబుగా నెత్తఁగన్
ఘనచక్రాయుధపాణి వీవు ధరణిం ♦ గాపాడఁగాఁ బుట్టినా
వని నే మానసమం దెఱింగితిని గం♦జాక్షా! రమానాథ! నే
డనిలో నీవిజయంబుఁ జూడమది నా♦కానంద మే భూవరా.

వ॥ అనుచు నప్పరశురాముండు దశరథరామునకుఁ బ్రదక్షిణ
నమస్కారంబు లాచరించి, యమ్మహామహు ననుగ్ర
హంబువడసి తపోవనంబున కరిగె; నంత దశరథాదులు
పరమానందభరితులై సాకేతపురప్రవేశంబు సేయఁ
బౌరులెల్లరు హర్షపూరితాంతఃకరణులై యానూత్నదంప
తులకుఁ గర్పూరనీరాజనంబుల నొసంగి యాశీర్వదింప
మంగళతూర్యారావంబులతో వధూవరులు రాజమందిర
ప్రవేశంబు సేసిరి. 72

క॥ రాముఁడు రవికుల సోముఁడు
భూమిని బ్రజ లెపుడు దన్నుఁ ♦ బొగడుచునుండన్
భూమిజతోఁ బ్రియమున నా
రామవిహారముల సలిపి ♦ రంజిలుచుండెన్. 73

వ॥ భరత, లక్ష్మణ, శత్రుఘ్నులును నిజాంగనలతో నానందించుచుఁ గొంతకాలంబు చనిన పిమ్మట, భరతశత్రుఘ్నులు బంధువీక్షణార్థంబై కేకయరాజ్యంబున కరిగిరి.

క॥ కాళిందీహ్రదయేశా!
కాళిందతటవిహార! ♦ కౌస్తుభహారా!
లీలామానుషవిగ్రహ!
పాలితగోపాలబాల ♦ పావనశీలా! 75

గద్యము.

ఇది శ్రీమద్గుంటూరు పురీస్థల వేణుగోపాల వరప్రసాద
కవితాలబ్ధయు, శాండిల్యసగోత్రసంభవ మాచిరాజు సుబ్బ
రాయార్య సౌభాగ్యలక్ష్మ్యంబికా తనూజయుఁ, గౌండి
న్యస గోత్రోద్భవ దేచిరాజు రామచంద్రా
మాత్య సుగుణనికురుంబ శేషాంబా ప్రేమైక
పుత్త్ర రామరాయాఖ్య ధర్మపత్నియు,
సుజనవిధేయయు నగు లక్ష్మీనరసమ్మ
నామధేయ విరచితంబైన శ్రీరామ
చరిత్రంబున బాలకాండము.

శ్రీ

వేణుగోపాలస్వామినే నమః.



శ్రీరామచరిత్రము.

అయోధ్యాకాండము.

శ్రీ కమలాసన పురహర
నాకాధిప వినుతచరణ ♦ నగధర! కృష్ణా!
రాకాశశాంకసమముఖ!
శ్రీకర గుంటూరువాస ♦ శ్రితజనపోషా. 1

వ॥ అవధరింపుము. 2

సీ॥ భూమీశుఁ డొకనాఁడు ♦ ముదమొప్పఁ దన సభా
సదుల నాలోకించి ♦ సభ్యులార!
యధికవృద్ధుఁడ గాన ♦ నవనిని బాలింపఁ
జాలను శ్రీరామచంద్రు నింకఁ
బృథ్వీశుఁ జేయ నేఁ ♦ బ్రియమార యోజించి
తిని మీరలెల్లరు ♦ దీని కిపుడు

సమ్మతించెద నేని ♦ జానకీజానిని
ధరణీశుఁ జేయుదుఁ ♦ దడయ కనఁగ

తే॥ గీ॥ నాలకించి ప్రజలు చాల ♦ హర్ష మొంది
పరమపావనుఁడగు రాముఁ ♦ బట్టభద్రుఁ
జేయుటయె మాకు మోదంబు ♦ చేయు మనుచు
నైకకంఠ్యంబుగా నాడి ♦ రచటివారు. 3

ఆ॥ వె॥ ఎల్లి శుభముహూర్త ♦ మెల్లవారలు జూడ
రామచంద్రుని యువ♦రాజొనర్తుఁ
బుర మలంకరింప ♦ ముదమునఁ జాటింపుఁ
డనుచు నాజ్ఞ నొసఁగి ♦ యావిభుండు. 4

సీ॥ రాముని బిలిపించి ♦ ప్రేమతో నాలింగ
నముఁ జేసి 'నాయనా! ♦ నాయనుంగుఁ
బుత్త్రికా! నే నిఁక ♦ భూమిని బాలింపఁ
జాలను నిన్నెల్లి ♦ సత్వరముగ
యువరాజుఁ జేయుదు ♦ సర్వభారముఁ దాల్చి
సర్వసుతయు నప్పు ♦ సుఖపడుపుఁ'
డని చెప్పి యొప్పించె ♦ నంత నీశుభవార్తఁ
బురజను లాలించి ♦ పురి నలంక

తే॥ గీ॥ రించి హర్షించుచుండ నా♦ రీతిఁ గాంచి
మంథరాఖ్యాత కుంభళి ♦ మాయలాడి
కటకటంబడి యవ్వార్తఁ ♦ గైకతోడఁ
దెలుపుటకు బిఱబిఱఁ జని ♦ పలికె నిట్లు.

తే॥ గీ॥ 'అక్కటక్కట నీకిప్పు ♦ డవనినాథుఁ
డెంత ద్రోహము చేసెనో ♦ యెఱుఁగ కీవు
సంతసించుచునున్నావు ♦ ఘాతలేసుఁ
జేయు రేపట శ్రీరాముఁ ♦ జెలియ! వింటె?' 6

ఆ॥ వె॥ అనఁగ దానిమాట ♦ లాలించి కైకేయి
'రాము సుగుణధాము ♦ రాజుఁ జేయఁ
బరమహర్షమగును ♦ భయమేల? రాముఁడు
భక్తిఁ జూచు నన్ను ♦ భరతుకంటె.' 7

సీ॥ అని మందహాసాంచి♦తాస్యయై వచియింప
నద్దాసి యిట్లనె ♦ 'నమ్మ! వినుము
సార్వభౌముని ప్రియ♦సతివి నీవగుట నా
కౌసల్య నెన్నఁడు ♦ గారవింప
వక్కారణంబున ♦ నామె నీపై నింకఁ
గాఠిన్యము వహించుఁ ♦ గాంత! నమ్ము;
రాజైన పిమ్మట ♦ రాముఁడు గర్వియై
భరతుని నిన్నును ♦ బాధపెట్టు

ఆ॥ వె॥ చిత్తవృత్తి నెఱిఁగి ♦ సేవింపనేరవు
వారలఁ గాన నిప్పు ♦ డుర్వినాథుఁ
డగినరీతి నడుగు ♦ ధరణీతలాధిపు
భరతుఁ జేయఁదగిన ♦ తమున మిక్కిమె. 8

సీ॥ దేవాసురులు పోర ♦ దివిజాళితోఁ గూడి
పుడమిఱేఁ డని సేసి ♦ మూర్ఛిలంగ

నీవు కాపాడ భూనేత ప్రియంబున
వరము లిచ్చెను గాన ♦ వసుమతీశు
నవ్వరద్వయము నేఁ ♦ డడుగు మం దొక్కటి
రాముని గాంతార♦భూమి కనుప
భరతుని వసుమతీ♦పతిని జేయుట రెండు
వరములు గోరుము ♦ వనజనయన!'

తే॥ గీ॥ యనుచు దుర్బుద్ధిఁ గఱుపఁగ ♦ నాలకించి
కైకమనమున ఘనరాజ్య♦కాంక్ష నొంది
మలినవసనంబుఁ దాలిచి ♦ మహిఁ బరుండి
దుఃఖమును బొందుచుండెను ♦ దుస్సహముగ. 9

తే॥ గీ॥ కలిమిపైదలిసైదోఁడు ♦ కలువఱేఁడు
కమలములసూడు నగు సుధా♦కరుఁడు గగన
భాగమున నుదయింపఁగ ♦ భాసురముగ
ధవళకాంతులు వ్యాపించె ♦ దశదిశలను. 10

తే॥ గీ॥ కోసలాధిపుఁ డా రాత్రి ♦ కుటిలచిత్త
యైన కైకేయిగృహమున ♦ కరిగి ప్రీతి
నామె దురవస్థఁ గనుఁగొని ♦ యాదరమున
నతివ నీ విట్లు నేలవై ♦ యడల నేల? 11

క॥ నీ కేమి కావలయునో
నా కెఱిఁగింపవె ప్రియమున ♦ నళినదళాక్షి!
నీకీ దైన్యం బేటికి?
నీకోరికఁ దీర్చువాఁడ ♦ నే నిపు డనగన్. 12

సీ॥ ధరణీశ! నీ వాడి ♦ తప్పవు గాన ము
న్నసిలోన నాకు ని♦చ్చిన వరద్వ
యంబును నే నిపు ♦ డడిగెద నొసఁగుము,
నాతనూజుని మహీ♦నాథుఁ జేసి
పదునాలుగబ్దముల్ ♦ పంపవలయు రాముఁ
దాపసవృత్తిఁ గాం♦తారములకు,
నీ రెండువరముల ♦ నిమ్మని కోరఁగ
హా! యని మూర్ఛిల్లె ♦ నవ్విభుండు

తే॥ గీ॥ కొంతవడికిని దెలివొంది ♦ 'కుటిలచిత్త!
యింతదురితాత్మక వని నే ♦ నెఱుఁగ కపుడు
పామునకుఁ బాలువోసిన ♦ పగిది నీకు
నధికదయఁ జూపి వరమీయ ♦ హాని కలిగె. 13

సీ॥ రామునిఁ గాంతార♦భూముల కనిపిన
నేను బ్రాణములతో ♦ నిలువఁజాల
వృద్ధుఁడనైతిని ♦ వినుము న న్నీరీతిఁ
బరితపింపఁగఁజేయఁ ♦ బాడిగాదు
మఱియు నారాముండు ♦ మాతకంటెను నిన్ను
భక్తిని సేవించు ♦ భరతు నెదను
భావించుఁ బ్రీతిని ♦ బావనశీలుఁ డా
రవికుల[illegible] ము♦గ్రింపువనుల

తే॥ గీ॥ కనుపుమనుటకు నో రెట్టు ♦ లాడె నీకు
నీవరంబును విడిచి యిం ♦ కేమియైన

నడుగుమిచ్చెద నీకు నే ♦ నతిముదమున
నన్నుఁ గరుణింపఁగదవె యో ♦ నళిననయన!' 14

సీ॥ అని వేడఁ గైకేయి ♦ 'యవనీశ! నాకిఁక
సేవరంబును వల ♦ దిట్లుసేయ
నిచ్చగింపవయేని ♦ యేనిఁక జీవింప
నోపను నీవె యీ ♦ యుర్వినుండి
సత్యవ్రతుం డను ♦ సత్కీర్తి నొందు' మ
టంచు నిష్ఠురముల ♦ నాడ నధిపుఁ
డేమైనవరముల ♦ నిత్తు నే నన మున్ను
మానిని నేఁ డిటు కౄర ♦ మూని యడిగె

తే॥ గీ॥ ననుచు దుఃఖాగ్నితప్తుఁడై ♦ యుల్లసూను
నడవి కె ట్లంపఁగల నని ♦ యడలి యడలి
సత్యహానిఁ దలఁచి మన ♦ శ్శాంతిలేక
యతిశయవ్యథ నారాత్రి ♦ నచటఁ గడపె. 15

క॥ తనకులజుఁడైన రాముని
మునివంద్యుని రాజుఁ జేయ ♦ మోదముతోడన్
దనుజూడ వచ్చెనో యన
దినకరుఁ డుదయించె నపుడు ♦ దిశలు వెలుంగన్. 16

ఉ॥ అంతట మానులున్ సచివు ♦ లాప్తులు భృత్యులు పౌరవర్గసా
మంతనృపుల్ ధరాసురులు ♦ మార్గముతో సభ కేగి జానకీ
కాంతు మహోత్సవంబుఁగను ♦ కాంక్ష వసింప వసిష్ఠమౌనిభూ
కాంతుఁ డిదేలొకో తడసెఁ గార్యముహూర్తము డాసెఁ గావునన్

తే॥ గీ॥ సచివశేఖర! నీవేగి ♦ సత్వరముగ
మనుజనాథుని దోడితె ♦ మ్మని వచింప
మంత్రిసత్తముఁ డగు నా సు♦మంత్రుఁ డేగి
తపసియానతిఁ దెలిపె నా ♦ ధరణిపతికి. 18

సీ॥ మంత్రిశేఖరునితో ♦ మాటాడనేరక
ధరణిని బడియుండె ♦ దశరథుండు
రాము నిటకు నీవు ♦ రయమునఁ దోడ్కొని
రమ్మనిచెప్పె నా ♦ రమణి యపుడు
సచివుఁడు చని వేగ ♦ జననియానతిఁ దెల్ప
రాముఁ డేతెంచి భూ♦రమణుఁ జూచి
తల్లి! జనకుఁ డిట్లు ♦ ధరణి మూర్ఛిల్లఁగ
నేమికారణ మన ♦ నింతి యనియె

తే॥ గీ॥ 'మున్ను నాకిచ్చి యుండె నీ ♦ భూవరుండు
వరయుగంబును నిపుడు నే ♦ వానిఁ గోర
వనములకు నిన్నుఁ బొమ్మని ♦ పలుకలేక
చింతనొందుచునున్నాఁడు ♦ చిత్తమందు.' 19

క॥ అని వివరింపఁగ రాముఁడు
తన కరముల జనకునెత్తి ♦ 'తండ్రీ! వినుమీ
మనమున నీమాత్రమునకె
యిన దుఃఖము నొందనేల? ♦ కాకుత్స్థవరా! 20

ఆ॥ వె॥ భరతుఁ డేలుఁగాక! ♦ వసుధ నే నిప్పుడే
విపినములకుఁ బోదు ♦ వేడ్కతోడఁ

జింత వీడు మని వచింపఁ గుమారు న
వ్విభుఁడు కౌఁగిలించి ప్రేమమీఱ. 21

సీ॥ అడలుచు 'హా! రామ హా! పుత్త్ర! సుగుణాఢ్య!
యినకులాబ్ధిశశాంక! యిక్ష్వురాత్మ
రాలికి మున్ను వరద్వయం బొసఁగిన
ఘనదోషమున దుఃఖవనధిఁ గూలి
ధర్మబద్ధుండనై తనయ! ని న్నిడుముల
పాలుసేసితి వనవాసమునకు
నీవేగ వలవ దీ నిర్దయుఁ జంపి రా
జ్యమును గైకొను' మన హరిహరి యని

తే॥ గీ॥ రామచంద్రుఁడు రెండు కర్ణములు మూసి
'జనక! యిట్టి కఠోరభాషణము లాడ
వలదు వనసీమఁ బదునాల్గువత్సరములు
గౌతుకంబునఁ గాలంబుఁ గడపినత్తు.' 22

క॥ అని యూఱడించి పిమ్మట
జననీగేహమున కేగి జనయిత్రికి న
వ్వనగమనచరితఁ దెలుపఁగ
ఘనశోకంబున వచించెఁ గాంత సుతునితోన్. 23

సీ॥ నాయనా! పుడమికి నాథుండు భరతుఁడే
యగుఁగాక ని న్నిట్లనాదరముగ
వనవాసమునకు భూవరుఁడు పొమ్మన నేల?
యేదేశమున కైన నేగి యచట

బిచ్చమెత్తుచునైన ♦ బీదజీవనమున
బ్రదుకనీయఁగరాదె? ♦ భానువంశ
వనధిసోమ! యిపుడు ♦ వనములకే వేగ
హాయిగానీ పుర♦ముండు నేను

ఆ॥ వె॥ నుండఁజాల నిక్క ♦ మోకుమార! యరణ్య
మునకు వత్తు ననుచుఁ ♦ బుడమిఁ గూల
రాముఁడామె నెత్తి ♦ ప్రేమ నూఱడఁ బల్కి
చింత వీడు మనుచుఁ ♦ జెప్పె నిట్లు. 24

తే॥ గీ॥ తండ్రిసత్యము నిలుపఁగఁ ♦ దలఁచి నేను
బోవుచున్నాఁడఁ గాంతార♦భూమి కిప్పు
డంతియేగాని వేఁడు న♦న్నంపఁ దలఁపఁ
డనఘుశీలుని బరుసంబు ♦ లాడకమ్మ. 25

తే॥ గీ॥ తల్లడింపకు మనమునఁ ♦ దల్లి! వినుము
విభుని విడనాడి సుతునితో ♦ విపినమునకు
వత్తు ననఁ జెల్లునే? వన♦వాస మేను
సలిపి వచ్చి మిమ్ముఁ గూర్తు ♦ జనని! నీకు. 26

వ॥ అనుచుఁ గౌసల్యాదేవి నూరార్చి వైదేహీసదనంబున కరిగి వనగమనవృత్తాంతంబు దెలుప నా సాధ్వియు తల్లియు వత్తు నన, సుకుమారియగు భూతనూజ విపిన ప్రదేశంబులం జరింపఁ నోప దనుచు రాముచందు ్రిందు విషాదాక్రాంతుండయ్యె. 27

క॥ క్రూరమృగాకీర్ణంబును,
ఘోరాసురవేష్టితంబు ♦ కోమలి వగు నీ

వారణ్యావాస మకటా!
యేరీతిఁ సలుపనేర్తు ♦ విట నుండు మనఁగ. 28

క॥ దనుజాంతక! నీ వుండఁగ
దనుజులకును మృగములకును ♦ దలఁకఁగ నేలా?
నినుఁ బాసిన మననోపను
జననుత! పతిఁబాయఁ దగునె ♦ సాధ్వికి ధరణిఁ. 29

క॥ అని పలువిధముల వేడఁగ
జనకసుతఁ బ్రేమమీఱ ♦ జననాథుఁడు దో
డ్కొనిపోవ సమ్మతించెను
వనితామణి పయనమయ్యె ♦ వనభూములకుఁ. 30

తే॥ గీ॥ అంత నివ్వార్త లక్ష్మణుం ♦ డాలకించి,
'తడయ కిప్పుడు కైకను ♦ ధరణిపతిని
జమునిపీటికిఁ బంపించి ♦ జగము మెచ్చ
నీకు రాజ్యాభిషేకంబు ♦ నేఁ డొనర్తు' 31

ఆ॥ వె॥ అనుచుఁ గ్రుద్ధుఁడైన ♦ యనుజన్ము రాముఁడు
శాంతముందఁ జేసి ♦ జనుల కవనిఁ
గలుగు చుండు నిట్లు ♦ కష్టసుఖంబులు
విధివశంబుకతన ♦ వినుము దీని. 32

ఆ॥ వె॥ కరుణఁజూచు నన్నుఁ ♦ గైకేయి సతతము
కలుషచిత్త కాదు ♦ కాన నుండ
నేఁడు కరుణవీడి ♦ నిష్కారణంబుగ
వెడలుమనుట యగును ♦ విధికృతంబు. 33

తే॥ గీ॥ తల్లిదండ్రుల నిందింపఁ ♦ దగదు మనకు
తండ్రి సత్యముఁ బాలింపఁ ♦ దలఁచి నేను
విపినమున కేగుచున్నాఁడ ♦ వీవు కోప;
మది మహాదోషకారణ ♦ మండ్రు బుధులు. 34

వ॥ అని యుపశమింపఁజేసి లక్ష్మణుండును తానును నగ్రజు
నితో నరణ్యంబున కేగ నిశ్చితుండయ్యె; నంత నాదినకరా
న్వయ ప్రదీపకులు నారచీరెలు ధరించి ధనుర్బా
ణపాణులై వైదేహీసహితులై కౌసల్యా, సుమిత్రా, దశ
రథ, వసిష్ఠాది గురుజనంబులకు నమస్కరించి, యాశీర్వా
దంబులు వడసి రాజప్రాసాదంబు విడిచి యరుగ, నెల్లరును
శోకాతిరేకంబున నాక్రందనంబు సేయ, రాజమందిరంబు
రామవిరహంబున కోర్వక విలపించుచున్నదో యన రోదన
ధ్వనులతో మాఱుమ్రోసె. పౌరులెల్ల రాక్రోశించుచు
వారలవెంట నేగి, వారించినను మరలక తమసానదీతీరము
దనుక వెంబడించిరి. అప్పటి కంసుమంతుం డస్త్రాద్రిం జేర
నారాత్రి యెల్ల రట విశ్రమించిరి. 35.

సీ॥ పౌరులు నిద్రావి♦వశులైన పిమ్మట
రామలక్ష్మణులు నా♦భూమి సుతయు
నర్థరాత్రంబున ♦ నటనుండి, వెడలి రా
యరుణోదయంబునఁ ♦ బురజనమ్మ
మేల్కాంచి దుఃఖించి ♦ మేదినీశుం డిట్లు
మోసగించె నటంచుఁ ♦ బురికిఁ బోయి

రచ్చట రామాదు ♦ లఘువినాశని యగు
భాగీరథిని జేరి ♦ బాల్యమిత్రుఁ

తే॥ గీ॥ డైన గుహునావచేఁ బ్రవాహంబుఁ దాఁటి
కాననమును బ్రవేశించి ♦ ఘనతపస్వి
యగుభరద్వాజు దర్శించి ♦ యాశ్రమమున
విశ్రమించి రారాతిరి ♦ ప్రియమెలర్ప. 36

సీ॥ పుత్త్రు లేగినదాది ♦ భూమీశుఁ డధిక సం
తాపంబు నొందుచుఁ ♦ దనకు మున్ను
భూసురుం డొసఁగిన ♦ భూరిశాపంబును
దలఁచి దుఃఖించుచుఁ ♦ దనసతులకుఁ
జెప్పె నీరీతిని ♦ "చిన్నతనంబున
వేఁటసల్పుచు నేను ♦ విపినమందు
బుడబుడరవమునఁ ♦ భూమీసురుం డొక
కుండతో జలములఁ ♦ గొనుచునుండ

తే॥ గీ॥ దాని వేదండరవముగఁ ♦ దలఁచి యపుడు
వేగ నొక శర మేయ నా ♦ వీనులకును
నార్తనాదంబు వినవచ్చె ♦ నంత నేను
భీతిఁ బరుగిడి కనుఁగొంటి ♦ విప్రసుతుని. 37

సీ॥ అంత నే నాతని ♦ కపరాధముం దెల్పి
మన్నింపు మని వేఁడ ♦ 'మనుజనాథ!
యెఱుఁగక చేసితి ♦ వీవపకారంబు
కావున దోషంబు ♦ కలుగ దిపుడు;

తాపసోత్తములు నా ♦ తల్లిదండ్రులు దీని
యోగదృష్టి నెఱింగి ♦ యుగ్రముగను
శపియింతు రిఁక నిన్ను ♦ సత్వరంబున నేగి
ప్రార్థింపు' మనుచుఁ దాఁ ♦ బరమపదవి

తే॥ గీ॥ కరిగె విప్రుఁడు, పిమ్మట ♦ నతనితల్లి
దండ్రులకుఁ జెప్పి, నాతప్పు ♦ దయను గావుఁ
డనుచు వేఁడఁగ ఘనచింత ♦ నడలి వారు
'మమ్ము దుఃఖింపఁ జేసితో ♦ మానవేంద్ర! 38

ఉ॥ భూవరవందితున్ సుగుణు ♦ భూరితపోవ్రతు సత్యసంధునిన్
బావనమానసున్ బరమ ♦ భక్తియుతున్ భువిఁ గూలనేసి మ
మ్మావిధి దుఃఖదావశిఖ ♦ నేఁచితి వృద్ధుల సాధుచిత్తులన్,
నీవును బుత్త్రశోకమున ♦ నే మరణింతువుగాక! భూధవా!'

ఆ॥ వె॥ అనుచు శాప మొసఁగి ♦ యావృద్ధులిరువురుఁ
దనయుఁ దలఁచితలఁచి ♦ తల్లడించి
దేహములఁ ద్యజించి ♦ దివమున కేగి రా
శాపఫలము నేఁడు ♦ సంభవించె. 40

క॥ హా! రామా! గుణధామా!
హా! రవికులజలధిసోమ ♦ యఘహరనామా!
హా! రామామణి! సీతా!
రారా లక్ష్మణకుమార! ♦ రా ననుఁ జేరన్." 41

తే॥ గీ॥ తనకుమారుల నీరీతిఁ ♦ దలఁచి తలఁచి
సారెసారెకుఁ జింతించి ♦ జనవిభుండు

పరమపదమును జేర నా♦ప్రభునికొఱకు
నవనిజనులెల్ల దుఃఖించి ♦ రథకముగను. 42

వ॥ అప్పటికి రామాదు లరణ్యంబున కేగి యాఱుదివసంబు లయ్యె! పుత్త్రవియోగమున కే విలపించుచున్న కౌసల్యా, సుమిత్రలు సార్వభౌముని మరణమునకు మఱియుఁ బ్రలాపింపఁజొచ్చిరి. అగ్నిసంస్కారంబు సేయ నొక్క సుతుఁడైన లేమిని మంత్రిపురోహితు లారాజేంద్రుని కళేబరంబును దైలపక్వంబు సేయించి భద్రపఱచి, భరతశత్రుఘ్నులం దోడ్కొనిరా భటులనంప వారలు కేకయరాజ్యంబున కరిగి, భరతశత్రుఘ్నుల కీ దుర్వార్తం దెలుపక, “మంత్రి పురోహితులు మిమ్ముల నతిత్వరితంబుగఁ దోడ్కొనిరా నాజ్ఞాపించి” రన రాజకుమారులు తత్తరంబున నయోధ్యకు విచ్చేయునప్పటికి సార్వభౌముఁడు మృతుండై పదునేనుదివసంబులయ్యె. జనసంచార శూన్యంబులై, యమంగళావృత్తంబులై యున్న రాజమార్గంబుల నవలోకించి భరతుఁడు శంకాకులితమానసుండై తల్లికడ కేగి “జననీ! పురమంతయు నిట్లు కళావిహీనంబై యుండ నేల? మంత్రిపురోహితులు నన్నింత త్వరితంబుగ రావింపఁ గతంబెయ్యది? తండ్రి కుశలియే!”యనియడుగ నామె సమస్తంబును విశదీకరించె. 43

సీ॥ ఆమాటలకును దుః♦ఖాగ్రహోదగ్రుఁడై
'యో మహాపాపిని! ♦ యోపిశాచి!

రాముఁ గాననల కంపి, ♦ రాజచంద్రుని జంపి,
యపకీర్తి వాతల ♦ యొందు నింపి
కారించితే నన్ను ♦ ఖలచిత్త! నినుఁ జంప
నాగ్రహించును రాముఁ ♦ డనుచు వెఱచి
విడిచితి నింక నే ♦ వీక్షింప నీ ముఖం'
బని శీఘ్రమునఁ బోయి ♦ యధిపుదనువుఁ

తే॥ గీ॥ గాంచి శోకించి యగ్నిసం♦స్కార విధుల
నర్హరీతిని గావించి ♦ యనుజుతోడ
రామచంద్రుని బ్రార్థించి ♦ రాజ్యమునకుఁ
బ్రభునిఁ జేయుదు ననుచు నా♦భరతుఁ డపుడు. 44

సీ॥ శత్రుఘ్నసహితుఁడై ♦ జననీహితామాత్య
భృత్యవర్గంబుతో ♦ వెడలి గుహుని
వలన రామాదులు ♦ వనమున కేగిన
మార్గంబు నెఱిఁగి య♦మ్మాన్యచరితు
లడవికి నరుదేర ♦ నప్పుడు చిత్రకూ
టాద్రిని విహరించు ♦ నవనిపతికి
సౌమిత్రి యనియెఁ 'బ్ర♦చండ సైన్యంబుతోఁ
గైకసూనుఁడు వచ్చెఁ ♦ గదనమునకు

తే॥ గీ॥ పుడమిఁ గొనియైనఁ దృప్తిని ♦ బొంద కకట!
వనములకుఁ గూడఁ దరుముచు ♦ వచ్చెఁ గాన
సమరమున నేఁడు భరతుని ♦ సంహరింప
వలయు' ననఁ బ్రేమతోఁ బల్కెఁ ♦ బార్థివుండు. 45

తే॥ గీ॥ 'అనుజ ! యీరీతిఁ బలుకకు ♦ మాఁగ్రహమునఁ
బరమభక్తుఁడుసుమ్మి యా♦భరతుఁ డెప్పుడు
పురమునకుఁ బ్రీతి మనలఁ గొం♦పోవ వచ్చె
ననఘశీలుని తని ని♦ట్లాడఁ దగునె?' 46

వ॥ అనుచు శాంతింపఁజేయుచుండునంతలో భరతశత్రుఘ్ను
లరుదెంచి ప్రణామంబుసేయ రఘువల్లభుం డతిప్రియం
బున వారల నాలింగనంబు సేసికొని, పితృమరణవార్త
నాలించి, దుఃఖించి, నివాపంబులు విడిచి, సకల బంధు
మిత్రాదుల నవలోకించి, సముచితాలాపంబులు సలిపిన
పిమ్మట భరతుఁడు కృతాంజలియై. 47

సీ॥ 'అన్న ! నాకునవి నీ♦వాలకింపుము కృప
రాజధానికి రమ్ము ♦ రవికులేశ!
కలుషాత్మయైన యా ♦ కైకేయి మాటలఁ
బాటింపనలదయ్య ♦ పరమపురుష !
రాజ్యంబు నీయది ♦ రాజేంద్ర! గొను మింక
నేను సేవించెద ♦ నీ పదములు
పురికి రావేని యో ♦ భూనాథ ! నేనును
నినుఁ గొల్చుచుందు నీ ♦ వనమునందె'

తే॥ గీ॥ యనుచు వేడఁగ శ్రీరాముఁ ♦ 'డనుజ! మనము
తండ్రివాక్యంబుఁ జెల్లింపఁ ♦ దగునుగాన
నబ్దములు పదునాలుగు ♦ నైన వెనుక
వచ్చి రాజ్యంబుఁగొని నీకు ♦ వాంఛఁ దీర్తు. 48

చ॥ జనకునిసత్యమున్నిలుప ♦ జ్ఞాతలమేలువమయెన్నఁడేనియున్
మనమున నైనఁదిట్టకుము ♦ మాతను గైకను భక్తిఁగొల్వుమీ"
యని దృఢనిశ్చితుండగుచు ♦ నగ్రజుఁడాడినఁ గైకసూనుఁడా
జనపతినిశ్చయంబునకుఁ ♦ జాలవిచారము నొంది యిట్లనెన్.

ఉ॥ 'భానుకులేశ! నీపరమ ♦ పావనపాదుకలైన నిచ్చినన్
వానినె నిన్నుఁగాఁదలఁచి ♦ భక్తినిగొల్చుచుభూమిఁగాచెదన్
ఓనరనాథ! మీ రడవి ♦ నొక్కదినంబును నాలసించినన్
మానక యగ్నిఁజొత్తునను ♦ మానము లే'దనె నెల్లరాననన్. 50

ఆ॥ వె॥ పరమభక్తుఁడైన ♦ భరతునిమాటల
కలరి రాముఁ డొసఁగె ♦ నాదరమునఁ
బరమపూజ్యమైన ♦ పాదుకాద్వితయంబు
ననుజుఁ డమలభక్తి ♦ నందుకొనియె. 51

తే॥ గీ॥ భద్రనాగంబుపైఁ బెట్టి ♦ పాదుకలను
భరతశత్రుఘ్ను లిరువురు ♦ పట్టి రపుడు
ఛత్రచామరములను దే ♦ జంబు మీఱ
నగ్రజుని మాఱుగా నెంచి ♦ యరిగి రంత. 52

సీ॥ రామచంద్రుఁడు లేని ♦ రాజధానిని బ్రవే
శింపనొల్లక కడుఁ ♦ జింతతోడ
వినుత నందిగ్రామ ♦ మున నిల్తునని యట
విడిసి యాభరతుఁడు ♦ వినయమొప్పఁ
బట్టాభిషేకంబు ♦ పాదుకలకుఁ జేసి
భక్తిఁ బూజించుచు ♦ వానిపేర

ధరను రక్షించుచుఁ ♦ దపసివేషముఁ దాల్చి
పట్టణంబున కంపె ♦ బాంధవులను

ఆ॥ వె॥ బరమభక్తుఁడైన ♦ భరతుని గనుఁగొని
సకలజనులు మెచ్చి ♦ సన్నుతించి
యతనియాజ్ఞ నెన్నఁ ♦ డడుగుదాఁటక యుండి
పరమ సౌఖ్యములను ♦ బడసి రపుడు. 53

క॥ వారాశిభవ్యమందిర !
వారిదనిభదివ్యదేహ ! ♦ వారణవరదా !
సూరిజనావన ! మారా
కారా ! గోకులవిహార ! ♦ కలుషవిదూరా. 54

గద్యము

ఇది శ్రీమద్గుంటూరుపుర్క్షేత్ర వేణుగోపాల వరప్రసాదకవితా
లబ్ధయు, శాండిల్యసగోత్ర సంభవ మాచిరాజు సుబ్బరా
యార్యసౌభాగ్యలక్ష్మ్యంబికా తనూజయుఁ, గౌం
డిన్యసగోత్రోద్భవ దేచిరాజు రామచంద్రా
మాత్య సుగుణనికురుంబ శేషాంబాపేర్మైక
పుత్ర రామరాయాఖ్య ధర్మపత్నియు,
సుజనవిధేయయు నగు లక్ష్మీనరసమ్మ
నామధేయ విరచితంబైన శ్రీరామ
చరిత్రంబున నయోధ్యాకాండము.

శ్రీ

వేణుగోపాలస్వామినే నమః.

శ్రీరామచరిత్రము.

అరణ్యకాండము.

శ్రీకృష్ణా ! యదుభూషణ !
కాకోదరగర్వహారణ ! ♦ కరివరగమనా !
లోకస్తుత్యా ! జనార్దన !
లోకములకు సుభము లిమ్ము ♦ లోకశరణ్యా. 1

వ॥ అవధరింపుము. 2

సీ॥ అవనిజాసహితులై ♦ యర్కకులోత్తముల్
సేమంబుతోడ నా♦చిత్రకూట
మును వీడి దండకా♦వనిఁ జొచ్చి మునులచే
నందందు సత్కృతు ♦ లంది మిగులఁ
గర్కశభూములఁ ♦ గాంతామతల్లితో
మెల్లన నడచుచు ♦ మేదినీశుఁ
డతికూర్మిఁ గైదండ ♦ నా సాధ్వి కొసఁగుచు
నామెధైర్యమునకు ♦ హర్ష మొంది

తే॥ గీ॥ వనవిచిత్రముల్ చూపుచు ♦ వనజముఖికి
భూరుహంబులనీడ నా♦పుణ్యశీలు
రచ్చటచ్చట నిలుచుచు ♦ నరుగుచుండ
నమ్మహాత్ములఁ గనుఁగొని ♦ యాటవికులు. 3

మత్త॥ భూరితాపసవేషులై రిటు ♦ భూమిపాలురదేలొకో
మారరూపులు మాననీయులు ♦ మానినీసహితంబుగా
ఘోరకాననసీమ నివ్విధిఁ ♦ గ్రుమ్మఱంగ ఫలానిలా
హారులై కృశియింప వీరల ♦ కవ్విధాత లిఖించెఁగా. 4

సీ॥ అనుచుఁ జింతింప న♦మ్మనుకులతిలకులు
శరభంగమున్యాది ♦ పరమతాప
సాశ్రమంబులయందు ♦ విశ్రమించుచుఁ గ్రూర
సత్త్వంబులను నిశా♦చరులఁ దునిమి
మునిబృందమున కతి ♦ మోదం బొనర్చుచుఁ
బల్లవ సుమ ఫల ♦ భరితవృక్ష
చయమును సుందర ♦ శారికా, శుక, పిక,
బర్హిగణంబును ♦ బరుగు లిడెడు

తే॥గీ॥ మృగసమూహంబులను గని ♦ హృష్టు లగుచు
గౌతమీతీరమందుఁ బ్ర♦ఖ్యాత మైన
పంచవటిఁ జేరి యచ్చటఁ ♦ బర్ణశాలఁ
గట్టి నివసించుచుండి రు♦త్కంఠ మెసఁగ. 5

సీ॥ ఇట్లుండ నొక్కనాఁ ♦ డినకులాభరణుని
దైత్యవల్లభుని సో♦దరి కనుఁగొని

కామించి వచ్చి యో ♦ రామ! శూర్పణఖను
　　నన్నువరియింపుము ♦ నళిననేత్రి!
యని వేడ రాముఁ డీ ♦ యతివ యున్నది నాకు
　　లక్ష్మణుఁ గోరుము ♦ లలన! యనఁగ
నాదైత్యవనిత రా♦మానుజునిం గని
　　పెండ్లాడు మనియెను ♦ బ్రీతిమీఱ
తే॥గీ॥ నేను రాముని భృత్యుఁడఁ ♦ గాన నన్నుఁ
　　బరిణయంబాడ సేవింప♦వలయు నోరుల
　　రామచంద్రు వరింపుము ♦ రాణివౌదు
　　వనియె సౌమిత్రి, యంత నా♦యసురకాంత. 6

ఆ॥ వె॥ సీతయుండ నన్నుఁ ♦ జేపట్ట నొల్లఁడు
　　నీచురాలు దీని ♦ నే భుజింతు
　　ననుచు హుంకరింప ♦ నవనిజ భీతిల్లె
　　నధిపుఁ డాగ్రహించి ♦ యనుజుఁ బిలిచె. 7

వ॥ అంత నాలక్ష్మణుండు రాముని చేసన్న నెఱింగి దానినాసి
　　కయుఁ, గర్ణద్వయంబును ఖండింప నదిరోదనంబు సేయుచు
　　జనస్థానంబునేలు ఖరాసురుని కడ కేగి తనదురవస్థం దెలుప
　　నాతండు సోదరీపరిభవంబునకుఁ గినిసి, దూషణత్రిశిరః
　　ప్రముఖనిశాచరులంగూడి చతుర్దశ సహస్రసేనా పరి
　　వృతుండై సమరంబున కరుదేర రఘుకుంజరుం డవ
　　లోకించి. 8

ఆ॥ వె॥ అవనిసుతను గావ ♦ ననుజుని నియమించి
　　యాహవమున కేగి ♦ యావిభుండు

ఘోరరణముఁజేసి ♦ కూల్చె దైత్యాళిని
ఖరయుతముగ భువిని ♦ ఘనతమీఱ. 9

తే॥ గీ॥ అసురసంహారమును గని ♦ యచటి మునులు
కుటిలదనుజాళిచేఁ గల్గు ♦ క్రూరబాధ
లెల్లఁ దీర్చితి వనుచు నా ♦ యినకులేశు
సన్నుతించిరి హర్షాతి♦శయముకతన. 10

తరళ॥ ధరణిజాధిప! ధర్మరక్షణ! ♦ దైత్యగర్వవిదారణా!
తరణివంశసుధాబ్ధిచంద్రమ! ♦ తాపసాళిశరణ్యమా!
దురితభంజన! భక్తరంజన! ♦ దుష్టదానవబృందముల్
ధగణిఁగూల్పగ మోదమయ్యెను♦ధారుణీధవ యిత్తఱిన్.

వ॥ అనుచు వేనోళ్ళఁ గీర్తించిరి. అంతనాశూర్పణఖ ఖర
దూషణాదులకొఱకు విలపించుచు, లంకేశ్వరుండగు రావ
ణుపాలికింబోయి యీవృత్తాంతంబు నెఱింగించి "యన్నా!
రామునిసతి సురూపవతి. ఎవ్విధంబున నయిన నీవామెం
దెచ్చికొ"మ్మని దురుపదేశంబుసేయ నతం డుప్పొంగి తన
మంత్రియగు మారీచు నవలోకించి. 12

శా॥ మారీచా! వినురాముఁ డవ్వనమునన్ ♦ మానీంద్రులన్ బ్రోవఁగా
వీరాగ్రేసరు లా ఖరాదులను జం♦పెన్ గాన వేవేగ నా
శూరున్ దండితుఁజేయ నాతని సతిన్ ♦ శోభాంగినిన్ దెత్తునే
నారామున్ గడుమోసగించెదఁజుమీ ♦ యామోదచిత్తుండనై. 13

ఉ॥ కావున నీవు రమ్యమగు♦కాంచనవర్ణకురంగతం ద్వరన్
భూవరులుండు తావునకుఁ♦బోయి ముదంబున సంచరింపు నే
నావనసీమ డాఁగి యపు♦డాసతిఁ దెచ్చెద వంచనక్రియన్
నీవిఁక నేగుమీ యనఁగ♦నీతియుతంబుగ నాతఁడిట్లనెన్.

ఉ॥ రాముఁడు మానవుండనుచు♦రాక్షసనాథ! తలంపఁబోకుమీ
భూమిని దైత్యబృందములఁ♦బోరనశింపఁగఁ జేయఁబుట్టె నా
శ్రీమహిళేశుఁడే యతఁడు♦సీతను గోరకుమయ్య! నీకు నా
భామినిమృత్యువే యగును♦బాగుగ నమ్ముము దీని నెమ్మదిన్.

ఆ॥ వె॥ పిన్ననాఁడతండు ♦ ప్రీతిని గాధేయు
క్రతువుఁ గావవచ్చి ♦ గాసినొందఁ
జేసె, నన్నుఁ గానఁ ♦ జేరవెఱతు రాము
నధిప యనఁగ నాతఁ♦డాగ్రహించి. 16

ఆ॥ వె॥ అసురమర్దనమున ♦ కవతరించిన యెడ
వెఱచినంత నన్ను ♦ విడువఁబోఁడు
గాన నిర్భయముగఁ ♦ గాంక్షింతు సీతను
భీతినొంద నిన్నుఁ ♦ బీఁచ మడఁతు. 17

వ. ఖరదూషణాదులను సంహరించిన నరాధమునకుఁ దగిన శిక్ష సేయక విడుతునే యన, మారీచుండు భీతుండై, నాకెట్లును జావు సిద్ధంబయ్యె; నీ నీచునిచేఁ జావనేల? రామునిచేఁ జచ్చిన మోక్షంబు చేకూరునని తలంచి, భర్మసారంగరూపము ధరించి, రామాశ్రమంబు చెంగట సంచరించుచుండ. 18

క॥ వనసీమను విహరించెడు
కనకకురంగంబుఁ గాంచి ♦ కాంతామణి దా
మనమున సంతోషించుచు
తన కది కావలయుననియెఁ ♦ దననాథునితోన్. 19

వ. లక్ష్మణుఁడు దాని నవలోకించి "కాంచన మృగంబు లెందైనంగలవే ? ఇవి దనుజమాయ"లని వచింప, రఘువల్లభుండు "నిక్కముగ లేడియైనఁ బట్టితెచ్చి జానకియభీష్టంబుఁ దీర్చెద; నిశాచరుండైనఁ ♦వెగటార్చి తాపసగణంబులకు మనఃప్రియంబు సేసెద" ననుచు, వైదేహీరక్షణంబునకు సౌమిత్రిని నియమించి, ధనుర్బాణంబులం గైకొని తా న మ్మాయామృగంబు వెనువెంట నేగ, నది చిక్కక కడు దూరమునకుఁ గొనిపోయె; రఘుకుంజరుండు వేసరి యొక్కనారాచంబు విడువ నబ్బాణఘాతంబునకు మారీచుఁడు నిజరూపంబు నొంది "హా! సీతా! హా! లక్ష్మణా!" యని కేకలువైచి జీవంబులఁ బాసె; నప్పుడు. 20

తే॥ గీ॥ సీత యా కేకలను విని ♦ చింత నొంది
"యన్న! లక్ష్మణ! వింటివె ♦ యార్తరవము
కుటిలదైత్యునిచే రఘు♦కుంజరునకు
నెద్దియో హాని కలిగె నీ♦వేగు మనఁగ. 21

సీ॥ 'తల్లి! యారావంబు ♦ దానవునిది గాన
విపరీతభావంబు ♦ వీడుమమ్మ!
అర్కవంశోత్తముం ♦ డాపద నొందిన
వసుధ కంపింపదే? ♦ వలదు భయము

వారిధు లింక వే? ♦ వనజమిత్ర శశాంక
తారకాబృంద మీ ♦ ధరణిఁ బడదె?
ఇవి నిశాచరమాయ ♦ లీ విఁక వీనిని
నమ్మవలదు నేఁడు ♦ నన్నుఁబంప

తే॥ గీ॥ నీ కపాయము చేకూరు ♦ నిక్కువముగ
ననఁగ వైదేహి మఱఁదిపై ♦ నాగ్రహించి,
'యార్యుఁడై యన్న పిలువ నీ ♦ వరుగ వకట!
తమ్ములని విశ్వసించును ♦ ధరణిధవుఁడు. 22

తే॥ గీ॥ రాజ్యమును గాని యంపె న♦రణ్యములకు
నొక్కతమ్ముఁడు మున్ను, నేఁ ♦ డుర్వినాథుఁ
డసురచేఁ గూల నీవు వ♦న్నపహరింప
నుత్సహించుచు నున్నాఁడ ♦ వోదురాత్మ! 23

క॥ నినుఁ గైకొందునె? నేనా
జనవంద్యుఁడు రానియెడల ♦ జలములనైనన్
అనలము నందైనను నా
తనువు విసర్జింతు నిచట ♦ తథ్యము పాపీ!'' 24

తే॥ గీ॥ అనుచు వల్లభుఁ దలఁచి ప్రే♦మాతిశయము
చేత నజ్ఞాన మొలయ నా ♦ సీత వల్క,
హరి! హరీ! యని కర్ణద్వ ♦ యంబు మూసి
యనఘశీలుఁడు లక్ష్మణుం ♦ డనియె నిట్లు. 25

సీ॥ 'అమ్మ! నా స్వప్నమం ♦ దైన నవ్విధముగ
భావించియెఱుఁగ ని ♦ పాదమాన!

దైవంబు తండ్రియు ♦ దాత గురుండును
శ్రీరాముఁడే యని ♦ చిత్తమందుఁ
దలచి సేవింతు నో♦తల్లి! సుమిత్రి
నీవగు భక్తి నిరతంబు ♦ నాత్మలోన
వనసీమ నీకు న♦పాయంబు వాటిల్లు
ననుచు నే నేగనై♦తిని క్షమింపు
తే॥ గీ॥ మాగ్రహింపకు పోయెద ♦ ననుచు వెడలి
'పంచభూతంబులార! ది♦క్పాలురార!
విహగబృందములార! భూ♦రుహములార!
యవనిజాతను గావరే' ♦ యనుచు నడిగె. 26

క॥ మనమున దుఃఖించుచు న
వ్వనితామణియుండ దైత్య♦పతి గని వేగన్
జనకజకడ కరుదెంచెను
మునివేషముఁదాల్చి యధిక♦మోదం బొప్పన్. 27

సీ॥ అవనీతనూజాత ♦ యతి నవలోకించి
సన్న్యాసియనినమ్మి ♦ సత్కరింప
జడదారి యాసాధ్వి♦చరితంబు నాలించి
రమణి నీవిచ్చట ♦ రాముతోడ
శ్రమమొందనేటికి ♦ సరగున నావెంట
రమ్ము గొంపోదు నే ♦ రావణుండ
నఖిలభోగంబులు ♦ ననుభవించెద వీవు
నన్నుఁజేపట్టిన ♦ నళిననయన!

తే॥ గీ॥ యనఁగ వైదేహి కోపించి ♦ యవనినాథుఁ
డిచట లేనపు డేతెంచి ♦ యిట్లు పేల
నేల? కొంచెము నిలువుమా ♦ యినకులాభ
రణుఁడు చనుదెంచి నుఱుమాడు♦రా దురాత్మ! 28

వ॥ అనుచుండ నద్దశాననుండు నిజాకృతింజూప నప్పరమసాధ్వి యత్తల్లి భయాతిరేకంబున మూర్ఛిల్లె. అంతఁ బంక్తికంధరుం డామె నరదంబున నిడికొని లంకానగరంబున కేఁగుచుండఁ గొంతతడవునకు వైదేహి తెలివినొంది శోకాక్రాంతయై. 29

సీ॥ హా! రఘుకుంజరా! ♦ యసురుఁ డీగతి నన్నుఁ
జెఱఁగొని చనియెడు ♦ శీఘ్రముగను
వచ్చి రక్షింపు మో ♦ వనరుహాలోచనా!
యన్న లక్ష్మణ! రమ్ము ♦ నన్నుఁగావు
మజ్ఞాని నగుచు ని ♦ న్ననుచితాలాపంబు
లాడిన పాప మి♦నాఁడె కంటి
నష్టదిక్పతులార! ♦ యవనీరుహములార!
నా మొఱఁ దెలుపరే ♦ నావిభునకు

తే॥గీ॥ ననుచు విలపించుచుండ నా♦యడవినున్న
విహగవల్లభుఁ డది విని ♦ వేగ వచ్చి
దానవునితోడ ఘోరయు♦ద్ధంబు సేయ
నతనిఁ బడఁజేసి యేగె న♦య్యసురవిభుఁడు. 30

సీ॥ పులుఁగురాజును జూచి ♦ భూసుత దుఃఖించి
నాయుదంతము రఘు♦నాయకునకుఁ

దెలుపునందాఁక నీ ♦ విల మనఁగదె యనె
నంబరవీధిఁ దా ♦ నరుగుచుండి
కొండపై నొకచోటఁ ♦ గోఁతులఁ గనుఁగొని
చీరె చెఱఁగున ♦ జేర్చి భూష
ణంబులు కపిపంచ♦కంబు ముందర వైచి
యవనీశునకు నిత్తు ♦ రనుచు నేగెఁ
తే॥గీ॥ దనపురమునకుఁ గొనిపోయి ♦ దానవుండు
తన్ను వరియింపు మని వేడ ♦ ధరణితనయ
వాని నిందించి తనువును ♦ వదల నిశ్చ
యించె; నంతట రావణుం ♦ డిందుముఖిని. 31

వ. అశోకవనంబున నునిచి, "ద్వాదశమాసంబులలో నీమెకు నాయం దనురాగముజనించునట్లు నయభయంబుఁ జెప్పుచుండుఁ"డని రాక్షసాంగనలం గాపలియుంచె. అట రామచంద్రుండు "మారీచుం డిడిన కేకలకు సీత భీతయై లక్ష్మణు నంపు నేమో" యనుచు వ్యాకులచిత్తుండై పర్ణశాలాభిముఖుండై వచ్చుచు మార్గమధ్యంబునఁ దమ్ముని నవలోకించి, గుండె ఝల్లు మన. 32

సీ॥ 'తమ్ముఁడా! వనమందుఁ ♦ దరుణి నొంటిగ నుంచి
రానేల? నీ' వన ♦ 'రఘకులేశ!
దైత్యుని కేకకు ♦ ధరణిజ భీతయై
యనుచితవాక్యంబు ♦ లాడ, నేను
వినఁజాల కీగతి ♦ నిటు వచ్చితి' నంచు
వినుపింప నారాముఁ ♦ డనియె 'నను జ!

భామినిమాటలఁ ♦ బాటించి నీవు రాఁ
దగదు దానవులచేఁ ♦ దరుణి కచట

తే॥ గీ॥ నే యపాయంబు కలిగెనో ♦ యిప్పు' డనుచుఁ
బరితపించుచు వచ్చి, యా ♦ పర్ణశాల
యందు సీతను గానక ♦ యధికశోక
విహ్వలుండై విపినమున ♦ వెదుకఁదొడఁగె. 33

సీ॥ 'హా! ప్రియసుందరీ! ♦ యసురులచే నేమి
యాపద నొందితో ♦ యబల యిపుడు
కుటిలకుంతల! నిన్నుఁ ♦ గ్రూరమృగంబులే
భక్షించెనో గద ♦ పద్మగంధి!
మృగ మేటి కరుదెంచె? ♦ మృగనేత్రి! దానికై
నే నేల యేగితి ♦ నిన్ను వీడి?
యడవికి నాతోడ ♦ నతిభక్తిఁ జనుదెంచి
కష్టంబు లెంచవు ♦ కమలవదన!

తే॥ గీ॥ సేవఁ జేయుదు వెపుడు నా ♦ చిత్త మెఱిఁగి
పరమసాధ్వీమణీ! నినుఁ ♦ బాసి యిఁకను
భువిని మననోప' ననుచు నా ♦ భూవరుండు
దుఃఖహుతవహతప్తుఁడై ♦ దొరలుచుండ. 34

సీ॥ అనుజన్ముఁ డతిచింత ♦ నాలింగనముఁ జేసి
'యన్న! యీరీతి దుః♦ఖార్ణవమున
మునుగఁ గార్యము చెడు ♦ మనమందు నోరిమి
వహియించి వేగ భూ♦వలయమెల్ల

గాలించి వైదేహిఁ ♦ గనుగొనఁ దగునంచు
ధైర్యంబుఁ గఱప నా ♦ ధరణినాథుఁ
డనుజసమేతుఁడై ♦ యడవుల వెదకుచు
'వనమహీజములార! ♦ పక్షిగణము
తే॥ గీ॥ లార! కంటిరె? 'కాంతాల♦లామ నిచట'
ననుచు నడలుచుఁ జనుచుండ ♦ నవనిఁబడిన
ఖగవరుఁడు కానఁబడి చెప్పెఁ ♦ 'గాంత నిపుడు
రావణుం డెత్తుకొనిపోయె ♦ రామచంద్ర! 35

క॥ జననాథ! వానితో నే
నని సేయఁగఁ బుడమిఁగూల్చి ♦ యరిగెను; నీ కా
జనకజ జాడం దెలుపను
మనియుంటిని ధరణి నిట్లు ♦ మహితగుణాఢ్యా!' 36

వ. అనుచు విశదీకరించి జటాయువు తనుత్యాగంబు సేయ, రఘు
వల్లభుం డావిహగవల్లభున కతిప్రియంబున సంస్కారంబులు
సలిపి యుత్తమలోకంబుఁ బ్రసాదించి వైదేహిజాడనరయ
ననుజసమేతంబుగ దక్షిణాభిముఖుండై యరుగుచుండ. 37

సీ॥ మార్గమధ్యమున న ♦ మ్మహనీయులఁ గబంధ
దనుజుఁడు మ్రింగ రా ♦ దాశరథులు
తెగటార్ప నాతండు ♦ దివ్యరూపము నొంది
'ఘనులార! నే నొక్క ♦ గగనచరుఁడ
నుగ్రకర్ముండనై ♦ యొకముని శాపంబు
బొంది దానవుఁడనై ♦ యుండి నేఁడు
మీకృపవలన నా ♦ మేను ధరించితి
మీకు శుభం బగు ♦ మిత్రసూను

తే॥ గీ॥ కడకుఁ బొండని చెప్ప; నా ♦ గగనచరుని
మాటలను విశ్వసించి య ♦ మ్మానసీయు
లినతనూజునిఁ గనుఁగొన ♦ నేగుచుండ
దారిమధ్యంబునం దొక్క ♦ ధన్యచరిత. 38

తే॥ గీ॥ శబరి యను తాపసాంగన ♦ సత్కరింపఁ
బుణ్యలోకంబు లొసఁగి య♦ప్పుడమిజేఁడు
పద్మశోభితవిమలపం♦పాతటమున
కవనిజాత నరయుకాంక్ష ♦ నరిగె వేగ. 39

క॥ కుంతీసుతసంరక్షక !
దంతావళమదవిదారి ! ♦ దానవవైరీ !
శాంతదయాకర ! వల్లవ
కాంతాజనచిత్తచోర ! ♦ కంధివిహారా ! 40

గద్యము

ఇది శ్రీమ ద్గుంటూరుపురీఖేల వేణుగోపాల వరప్రసాదకవితా
లబ్ధయు, శాండిల్యసగోత్రసంభవ మాచిరాజు సుబ్బరా
యార్యసౌభాగ్యలక్ష్మ్యంబికా తనూజయుఁ, గౌండిన్య
సగోత్రోద్భవ దేచిరాజు రామచంద్రామాత్య
సుగుణనికురుంబ శేషాంబా ప్రేమైకపుత్ర
రామరాయాఖ్య ధర్మపత్నియు, సుజనవి
ధేయయు నగు లక్ష్మీనరసమ్మ నామ
ధేయ విరచితంబైన శ్రీరామ చరి
త్రంబున నారణ్యకాండము.

శ్రీ

వేణుగోపాలస్వామినే నమః.

శ్రీరామచరిత్రము.

కిష్కింధా కాండము.

శ్రీ తులసీదామా! నవ
నీతప్రియ! వేణుగాన ◆ నిరతాత్మా! యశో
దాతన్వీగర్భాంబుధి
శీతకిరణ! కంసహరణ! ◆ శ్రితజనభరణా! 1

వ॥ అవధరింపుము. 2

కం॥ మునివేషంబులు తాలిచి
ధనువులు చేఁబూని తిరుగు ◆ దశరథసుతులన్
వనచరపతి సుగ్రీవుఁడు
కని భీతుండగుచుఁ బల్కెఁ ◆ [illegible] తుతోన్. 3

ఆ॥ వె॥ వాలి యనుప వీరు ◆ వచ్చినారని తోఁచెఁ
'బవనతనయ! వేగ ◆ [illegible] కడకు

నరిగి సర్వ మరసి ♦ యరుదెమ్ము నాచెంత'
కనఁగ వెడలె నాతఁ ♦ డధిపునాజ్ఞ. 4

వ॥ అనిలసూనుండు పంపాతటవనంబుననున్న రామలక్ష్మణుల 5
పాలికిం బోయి నమస్కరించి.

సీ॥ కందర్పరూపులు ♦ ఘనులు రాజులు మీరు
మునివేషధారులై ♦ వనమునందు
సంచరింపఁగ నేల? ♦ సరగున నెఱిఁగింపుఁ'
డనఁగ రామానుజుం ♦ డాదరమున
'దశరథాత్మజులము ♦ తండ్రిపంపున వచ్చి
పంచవటీనామ ♦ వనమునందు
భూసుతఁ గోల్పోయి ♦ భూములు వెదకుచు
వచ్చినార మిటకుఁ ♦ బ్లవగవర్య!
తే॥ గీ॥ నీదు నామముఁ దెలుపుమీ ♦ మోదమలర'
ననఁగ నంజనాతనయుఁడు ♦ హర్ష మొంది
'వనజహితనందనుం డగు ♦ వనచరేంద్రు
సచివుఁడను నేను జననుత♦చరితులార! 6

సీ॥ హనుమదాఖ్యుండ నే ♦ నంబుజాక్షసుతుండు
వాసవి కోడి యీ ♦ నరధరమున
నివసించుచున్నాఁడు; ♦ నేఁడు నాతో మీరు
దయచేయుఁ డట' కని ♦ దాశరథుల
ఋశ్యమూకస్థుఁడౌ ♦ వృక్షచరేంద్రుని
కడకుఁ గొంపోయి యా ♦ ఘనులచరిత

వినుపింప నాతఁడు ♦ వినయమునను వారిఁ
బూజించి యనియెఁ 'బూ♦బోఁడి యొకతె

తే॥ గీ॥ దానవునితోడ నంబరా♦ధ్వమునఁ జనుచు
మూటయొక్కటి పడవైచి ♦ పోయె రామ!
చూడు' మన దానిఁ గనుఁగొని ♦ 'సుదతిమేని
భూషణము'లని ఘనచింతఁ ♦ బుడమివ్రాలె. 7

క॥ హా! రామామణీ! సీతా!
యా రావణుచేతఁ జిక్కి ♦ యనదవలె నీ
వేరీతి నడలుదానవొ?
ఘోరాపదలకును నిట్లు ♦ గుఱియైతి వయో! 8

తే॥ గీ॥ అనుచు విలపింప సుగ్రీవుఁ ♦ 'డనఘ! యింకఁ
జింత వీడుము నే నతి♦శీఘ్రముగను
జగమునంతయు వెదకి యా ♦ జనకజఁ గని
వచ్చుటకుఁ బంపుదును కీశ♦వరగణమును.' 9

క॥ అని యోదార్చి ప్రియంబున
జనపతికిం దెలిపె నిట్లు ♦ చండకిరణనం
దనుఁ డతిసంతాపంబునఁ
దన చారిత్రంబు నెల్లఁ ♦ దగువచనములన్. 10

సీ॥ "మాయావితోఁ బోర ♦ మాయన్న మున్ను ద
రీద్వారమున నన్నుఁ ♦ బ్రీతి నిలిపి
గహ్వరంబునఁ జొచ్చి ♦ కదనంబొనర్చె నే
నగ్రజు నానతి ♦ నచట నుండ

నేడాది గడచె నే ♦ నెఱుఁగనైతిని వాలి
జాడను మఱియును ♦ జండదనుజ
భీషణాలాపముల్ ♦ వినఁబడసాగెను
రక్తప్రవాహముల్ ♦ రాఁదొడంగ

ఆ॥ వె॥ నంత నచట వాలి ♦ హతుఁడయ్యె నని యెంచి
బిలముఖమున నొక్క ♦ పెద్దబండ
నడ్డువైచి నగరి ♦ కరిగితిఁ జింతతో
రాజనైతిఁ బిదప ♦ రాజ్యమునకు. 11

తే॥ గీ॥ కొంతకాలము గడువఁగ ♦ గుపితుఁడగుచు
వాలి యరుదెంచి ననుఁ గాంచి ♦ 'పాపి! నన్నుఁ
దమ్ముఁ డని ప్రేమ నే మది ♦ నమ్మియుండ
బిలమునకు రాతి నడ్డము ♦ బెట్టి వచ్చి. 12

తే॥ గీ॥ రాజ్యమును గొంటి వీఁక నమ్మ♦రాదు నిన్ను'
ననుచు నిందింప నిల్లంటి ♦ నగ్రజునకు
'నచట నొకయేఁడు వేచి నే ♦ నసురుచేత
హతుఁడవై యుందు వనుచు గు♦హాముఖమున. 13

తే॥ గీ॥ రాతి నడ్డము వైచితి ♦ రక్కసుండు
బయటి కరుదేరకుండఁగఁ ♦ బ్లవగవర్య!
కొనుము రాజ్యము నీ వీఁకఁ ♦ గొలుతు నేను
నిన్ను నెప్పటివలె' నని ♦ విన్నవింప. 14

తే॥ గీ॥ అతఁడు నను విశ్వసింపక ♦ యాగ్రహించి
నాతరుణియగు రుమఁ గొని ♦ నన్ను మోది

వెడలనడవఁగ నీరీతి ♦ భీతి నిచట
నున్నవాఁడ" ననంగ నా ♦ యుర్విధవుఁడు. 15

ఆ॥ వె॥ 'వాలిఁ దునిమి నిన్ను ♦ వానరేంద్రు నొనర్తు
నమ్ము చింత వీడు ♦ నళినమిత్ర
తనయ!' యనఁగ నతఁడు ♦ 'దశరథనందనా!
వినుము వాలిబలము ♦ విన్నవింతు. 16

ఆ॥ వె॥ పర్వతముల నెత్తి ♦ బంతియాటాడును
చంగలించి దాటు ♦ సాగరములు
ఘనబలుండు వాలి ♦ కదనమందున నోరు
లెదురఁజాల రతని ♦ నినకులేశ! 17

వ॥ నీ వమ్మహాసత్త్వశాలిని జయింపఁగలవా యని సందియంబుగ నున్నది. ఇట నున్న సప్తసాలంబుల నొక్కశరంబునఁ గూల్తువేని, శక్రతనూజునిం దెగటార్పఁ జాలుదువని విశ్వసింతు నన, మందస్మితసుందరవదనారవిందుండై రామభద్రుం డొక్కసాయకంబున నమ్మహామహీరుహసప్తకంబును గూల్చె. సుగ్రీవుం డది గాంచి హర్షపరిప్లుతాంతరంగుండై, రఘుకుంజరుండు వాసవనందనుం దెగటార్పఁగలం డని విశ్వసించి, కిష్కింధాపురద్వారంబున కరిగ సింహనాదంబుసేయ వాలి రోషావిష్టుండై సమరంబున కరుదెంచె, నంత. 18

క॥ తరులు గిరులు చాలిచి మద
కరులన నురుశౌర్యమలర ♦ గర్జించుచు నా

తరుచరవీరులు పోరఁగఁ
దగణిసుతుఁడు కొంతవడికి ♦ దర్పము వీడెన్. 19

వ॥ అప్పుడు రామలక్ష్మణు లొక్క మహీరుహంబు చెంత నిలిచి సంగరంబు నవలోకించుచు రవిసూనుండు తూలుట నెఱింగి. 20

ఉ॥ రామనృపాలసోముఁడు ప♦రాజితభార్గవరాముఁ డత్తఱిన్
భీమబలుఁ సురేంద్రసుతు ♦ భీకరశాత్రవభంజనోత్సుకున్
భూమినిఁ గూలనేసె నొక ♦ భూరిశరంబున, వాలి యంత నా
భూమిపుత్రోడ నిట్లనియె ♦ భూవర! నీ విటు సేయఁ బాడియే?

క॥ అనుజునితోఁ బోరెడు నెడ
వనసాలము పొంత డాఁగి ♦ బంటువలె నీ
వని నన్నుఁ గూలనేయఁగ
జనులెల్లరు నగరె నీదు ♦ శౌర్యంబునకున్. 22

వ॥ అనుచు శరవేదనాభరంబునఁ బెక్కువిధంబులఁ దూలనాడ నమ్మహామహుం డాతనికడ కరుదెంచి. 23

సీ॥ అనుజన్మసతిని నీ ♦ వన్యాయముగఁ గొన
దండించితని నేను ♦ ధర్మవిధిని
నుర్విని మృగముల ♦ నురులొడ్డియును బొంచి
యొండొంటితోఁ బోరు♦చుండునపుడు
వివిధరీతులను భూ♦విభులు వధించెద
రది యధర్మంబు గా ♦ దధిపతులకు
శాఖామృగంబ వీవు ♦ జాటున నిలిచి నే
నిపుడు వధించితి ♦ నిందువలన

తే॥ గీ॥ నాకు దోషంబు లేదన ♦ నగచరుండు
తాను జేసిన దురితంబుఁ ♦ దలఁచి వగచి
వినయమున క్షమియింప న ♦ వ్విభుని వేఁడి
తనతనయు నప్పగించెను ♦ దాశరథికి. 24

వ॥ అనంతర మాతఁడు సుగ్రీవు నతిప్రియంబునఁ జేరఁ బిలిచి, తనసతీసుతు లగు తారాంగదుల నాతని కప్పగించి దివంబున కేగ, నవ్వలీముఖాధిపుని కొఱకు తారాంగద సుగ్రీవులు ప్రలాపింప రామచంద్రుం డూఱార్చి, వాసవ తనూజునకు సంస్కారంబు జరిపించి, పుణ్యలోకంబు నను గ్రహించి, కిష్కింధకు సుగ్రీవు నధిపునిగను, నంగదుని యువరాజుగను నియమించి వారలం బురి కనిపి, తాననుజ సమేతంబుగ మాల్యవంతంబున నివసించుచు, వైదేహిని దలంచి పరితపించుచు, శత్రుభంజనంబున కయోగ్యం బగు వర్షఋతువు నటఁ గడపుచుండె నప్పుడు. 25

ఆ॥ వె॥ జలదచయము గ్రమ్మె ♦ సౌదామినీకాంతు
లొప్పె దిశల మొగళు ♦ లుఱుమసాగె
వసుధ వర్షవారిఁ ♦ బంకిలం బయ్యెను
జెలఁగి భేకరవము ♦ చెవుడుపఱచె. 26

తే॥ గీ॥ వర్షఋతు వేగ నాకాశ ♦ పథమునందుఁ
జండకిరణుఁడు భాసిల్లె ♦ శౌర్యమలర
బుష్పసంశోభితములయ్యె ♦ భూరుహములు
సారసంబులు వికసించె ♦ సరసులందు. 27

వ॥ ఇట్లు నేత్రానందకరంబగు శరదృతుప్రవేశంబైన పిమ్మట
రామచంద్రుండు సుగ్రీవుని రావించి, సీతాన్వేషణంబు
నకు వానరగణంబుల నంపనాజ్ఞాపింప, నతండు "మహీవల
యంబుం గుఱిమ్మఱి యొక్కమాసంబులోన భూతనయ
వృత్తాంతంబు నరసి రం"డని యాజ్ఞాపించి ప్లవగవీరుల నలు
దిశల కనిపెను. హనుమ దంగద జాంబవ దాదివీరోత్తం
సులు దక్షిణదిశ కేగుచుండ, రఘువల్లభుం డాంజనేయుని
బిలిచి "కపికుంజరా! నీవలనం గార్యసాఫల్యంబగు నని
భావించెద. నీ వియ్యంగుళీయకంబుం గొనిపోయి వైదేహి
కానవాలుగ నొసంగి, యా సాధ్వీలలామవృత్తాంతంబు
నరసిర"మ్మని ప్రియంబునం బలుక, నతండు ప్రమోదహృ
దయుండై కపులంగూడి వెడలె నంత. 28

కం॥ గిరులును గుహలును వనములు
పురములు పల్లెలును విజన ♦ భూముల నెల్లన్
దరుచరులు వెదకి వచ్చిరి
ధరణీసుతం గానలేక ♦ తరణిజు కడకున్. 29

సీ॥ పవనతనూజాది ♦ ప్లవగులు దక్షిణ
భూభాగకానన ♦ ములును శైల
గుహలెల్లఁ గాలించి ♦ కోమలిజాడలుఁ
గనుఁగొన నేరక ♦ కడువిచార
మొందుచు వింధ్యాద్రి ♦ నుపవిష్టులైయుండఁ
బక్షివల్లభుఁడు సంపాతినాముఁ
డా జటాయువునన్న ♦ యరసి వానరులార!
యొకనాఁడు రావణుం ♦ డుర్వీసుతను

తే॥ గీ॥ గగనవీథిని గొంపోవఁ ♦ గాంత దుఃఖ
ము నను "రామా" యనుచు నేగె ♦ దనుజుపురికి
కంధి శతయోజనంబులుఁ ♦ గడతు రేని
ధరణిజను గాంతు రని తెల్పెఁ ♦ దరుచరాళి. 30

తే॥ గీ॥ సంతసంబున నేగి యా ♦ శరధిచెంత
వరమహేంద్రాఖ్య నొప్పుప♦ర్వతము నెక్కి
వనధి దాటంగఁ జాలిన ♦ వనచరుండు
పవనసూనుండె యనిరి యా ♦ ప్లవగులెల్ల. 31

క॥ యదుకుల వార్ధిసుధాకర!
ముదితాత్మక! దైత్యగర్వ ♦ మూలవిదళనా!
సదమలగుంటూరుపురీ
సదనా! గోపాలబాల! ♦ సజ్జనపాలా! 32

గద్యము.

ఇది శ్రీమద్గుంటూరుపురీఖేల వేణుగోపాల వరప్రసాద కవితా లబ్ధయు, శాండిల్యసగోత్రసంభవ మాచిరాజు సుబ్బరాయార్య సౌభాగ్యలక్ష్మ్యంబికా తనూజయుఁ, గౌండిన్యసగోత్రోద్భవ దేచిరాజు రామచంద్రామాత్య సుగుణనికురుంబ శేషాంబా ప్రేమైక పుత్ర రామరాయాఖ్య ధర్మపత్నియు, సుజనవిధేయయు నగు లక్ష్మీనరసమ్మ నామధేయవిరచితంబైన శ్రీరామచరిత్రంబున గిష్కింధాకాండము.

శ్రీ

వేణుగోపాలస్వామినే నమః.

శ్రీరామచరిత్రము.

సుందరకాండము.

శ్రీరుక్మిణీ సతీ హృ
త్సారస దిననాథ! విజిత దానవనాథా!
క్షీరాబ్ధిసదన! రాజిత
హారా! నవనీతచోర! యఘసంహారా. 1

వ॥ అవధరింపుము. 2

కం॥ తనమనమున రామునిపద
వనజంబులు నిలిపి మ్రొక్కి వాయుసుతుండ
వ్వననిధి దాటఁగ నెగిరెను
ఘనబలదర్పములు మెఱయ గగనంబునకున్. 3

ఆ॥వె॥ పవనతనయుఁడట్లు వాయువేగంబుతో
నబ్ధి దాటి యచట నలపుమన్న

ఘనసువేల మను న♦గంబుపై డిగ్గి యా
దనుజనాథుపురిని ♦ గనియె నెదుట. 4

క॥ అనుపమమణిగోపురములు
కనకపు సౌధములు గలిగి ♦ కమనీయంబై
ధననాథుపురిని గేరెడు
ఘనలంకాపట్టణమును ♦ గనుఁగొని, యంతన్. 5

క॥ ననుఁ జూచిన నీరక్కసు
లని సేయఁ గడంగిరేని ♦ నవనిజ నిచటన్
గనుఁగొనుట దుస్తరం బని
మనమునఁ దా నిశ్చయించె ♦ మాపున వెదుకన్. 6

ఆ. వె. అంతఁ గమలమిత్రుఁ ♦ డస్తాచలముఁ జేర
నలమెఁ దమము దిశల ♦ నంబుజములు
ముకుళితంబులయ్యెఁ ♦ బులుగులగుంపులు
నిలయములను జేరి ♦ నిదురనొందె. 7

తే॥ గీ॥ గగనతలమునఁ దారలు ♦ గానఁబడియె
నపుడు వెన్నెలపులుఁగులు ♦ హర్షమొందె
మెల్లమెల్లన వచ్చు జా♦బిల్లిఁ గాంచి
కలువపూవులు వికసింపఁ ♦ గొలకు లలరె. 8

వ॥ అంత నాంజనేయుం డంగుష్ఠమాత్రదేహుండై పురప్రవే
శంబుసేయ, నగరద్వారంబున లంకయను నొక్క నిశా
చరి భీషణాకృతితో వచ్చి "నీవు నిశాసమయంబునఁ బుర
ప్రవేశంబు సేయనేల?" యని గర్జించి యొక్కదెబ్బ

వైచెను. తోడనే యంజనాసుతుం డుగ్రుండై పిడికిలితో
నొక్కపోటుఁ బొడువ నది నేలఁ గూలి 'కపివీరా! సీతాన్వే
షణంబునకు వచ్చిన వానరునిచే నా కపజయము చేకూరి
నప్పుడు లంకకుఁ జేటు వాటిల్లు నని ము న్నొక మహా
త్ముండు నా కెఱింగించియుండె! నేనింక ని న్నడ్డగింపనొల్ల
యథేచ్ఛంబుగఁ జను మన, ననిలతనూజుండు ప్రాకార
ములు గడచి పురంబు సొచ్చి, రాజప్రాసాదంబులు, మంది
రంబులు, మహానసగృహంబులు, వారణవాజిశాలలు,
నారామప్రదేశంబులు మొదలుగ నగరమంతయుఁ
బరిశీలించి భూతనయ నెచ్చోటను గానక చింతించుచు
నశోకవనంబు నారయ నరిగి, యట నొక మహీరుహంబు
క్రింద. 9

సీ॥ చింతాభరంబుచేఁ ♦ జిక్కి నిశాచర
కాంతలనడుమను ♦ గ్రాలుదాని
ఘోరదైత్యాంగనా♦క్రూరభాషణముల
కనిశంబు నాత్మలో ♦ నడలుదాని
మలినాంబరముఁ దాల్చి ♦ మహివంకఁ జూచుచు
నొరుల నీక్షింపక ♦ యున్నదాని
రామనామంబునే ♦ వేమఱుఁ దలఁచుచుఁ
గన్నీరు నించుచు ♦ నున్నదానిఁ

ఆ॥ వె॥ గాంచి సంతసించెఁ ♦ గపివర్యుఁ డాసతి
సీత యనుచు నమ్మి ♦ చిత్తమందుఁ

దరుణికడకుఁ బోవఁ ♦ దరుణముకా దని
వేఁచి కూరుచుండె ♦ వృక్షమునను. 10

సీ॥ రావణుం డానిశి ♦ రమణీయవేషుఁడై
కామినిఁ గనవచ్చి ♦ కాంక్షమీఱఁ
బలికె సీకతిని ♦ "భామ! నన్నొకమాఱు
మోమెత్తి చూడుము ♦ మోదమలరఁ
గాననంబునఁ బడి ♦ కందమూలంబులు
గుడుచు మానవునికై ♦ కుందనేల?
ఘనసముద్రము దాఁటి ♦ కాంత! నిన్ గనుఁగొన
వశము గా దతనికి ♦ వాంఛ వలదు

ఆ॥వె॥ చింత వీడి నన్నుఁ ♦ జేపట్టు మిప్పుడే
రాణి నిన్నొనర్తు ♦ రాజ్యమునకు
భాగ్యమెల్ల నీది ♦ పద్మాక్షి! నమ్ముము
రాము విడిచి రాజ్య♦రమను గొనుము. 11

తే॥గీ॥ సుర గరుడ యక్ష రాక్షస ♦ శూరవరుల
సమరమందు జయించితి ♦ నమరు లెపుడు
నూడిగము సేయుచుందు రో ♦ యువతి! నాకు
నరుఁడు ననుఁ గెల్వనేరఁడు ♦ నమ్ము మదిని. 12

తే॥గీ॥ రత్నభూషణములు దాల్చి ♦ రమ్యముగను
మణిఖచితభాసితంబగు ♦ మందిరమున
దివిజకాంతాళి సేవింపఁ ♦ దేజరిలుచు
నన్నుఁగూడి సుఖింపుము మో ♦ నన్నుతాంగి!" 13

వ॥ అనుచుఁ బెక్కువిధంబులఁ బ్రేల, వైదేహి రోసి యా
నీచునితో మాటాడనొల్లక యొక్క తృణంబు చేఁబూని
దాని నుద్దేశించి. 14

సీ॥ "దానవ! నను నాఁడు ♦ దైత్యాంతకుఁడు లేని
సమయంబునను వెచ్చి ♦ శౌర్యమెల్ల
నిచటఁ జూపెడి నిన్ను ♦ నెట్టి శూరుం డనఁ
జెల్లు? నీ వీఁకనైనఁ ♦ జెడుతలంపు
విడనాడి నను రామ♦విభున కొసంగుము
కాదేని త్వరఁదు సం♦గ్రామమందు
బాంధవయుతముగఁ ♦ బరిమార్చి నిను; వేఁగ
నన్నుఁ గొంపోవును ♦ నమ్ము మదిని

తే॥ గీ॥ రాఘవులశౌర్య మెఱుఁగవే? ♦ రావణుండ!
చిన్నతనమున జంపఁడే ♦ భీమబలుల
నని వధింపఁడె మొన్న ఖ♦రాదిశూర
దనుజులను గాన నన్ను నా♦ధవున కిమ్ము. 15

ఆ॥ వె॥ శాప మొసఁగి నేనె ♦ చంపఁజాలుదు నిన్ను
నైన నినకులేశుఁ ♦ డని వధించి
ఘనయశంబు నొంద ♦ మనమునఁ గోరుచు
నోర్చుచుందు బాధ ♦ లోదురాత్మ! 16

తే॥ గీ॥ నీ మహావైభవంబును ♦ నేను గోర
నిన్నుఁ దృణముగ భావింతు ♦ నిక్కముగను

బ్రాణమునఁ దీఁపి గలదేనిఁ ♦ బరసతులను
బాపవచనంబు లీరీతిఁ ♦ బలుక కిఁకను." 17

వ. అనుచు నిర్భీతయై వచింప రావణుం డుగ్రుండై యప్పతివ్రతాశిరోమణినిఁ జంప నుంకించి కరవాలంబు నెత్తి, ధాన్యమాలిని యను పత్ని వారింపఁ గొంత శాంతించి "ఇఁక రెండుమాసములవఱ కీమెకు నాయం దనురాగము జనించునట్లు బోధింపుఁడు. అనంతర మివ్విధంబుననే ధిక్కరించిన వధింతు" ననుచు, నిశాచరాంగనలకుఁ జెప్పి చనియె, నంత నా క్రూరవనితలు. 18

క॥ "త్రిభువనసేవితు దానవ
విభునిం జేపట్టి యిచట ♦ వివిధసుఖము లో
యిభయాన! వడయు మిఁక నీ
విభునామము నెత్తవలదు ♦ విను మా మాటల్. 19

తే॥ గీ॥ ఆకు లలములు గుడుచుచు ♦ నడవిఁ దిరుగు
నల్పనరుని దలంప కీ ♦ యసురపతిని
బ్రీతిఁ గూడి సుఖింపుమో ♦ సీత! యిచట
రాక్షసాధిపు నిట్లు ని♦ర్లక్ష్యబుద్ధి. 20

తే॥ గీ॥ ధిక్కరించిన నిన్నిఁక ♦ నిక్కముగను
ఖండఖండములుగఁ గోసి ♦ కాంక్షదీర
భక్షణమొనర్తు" మనుచును ♦ బలువిధముల
దైత్యకాంతలు బెదరింప ♦ ధరణిజాత. 21

ఆ॥ వె॥ "భాగ్యవంతుఁడైన ♦ భాగ్యహీనుండైనఁ
బతిని విడువఁదగదు ♦ సతుల కెపుడు
ధర్మమట్టి దృజించి ♦ ధనమున కాశించి
బ్రదుకనొల్ల దనుజ♦భామలార! 22

వ॥ నన్ను మీ యిచ్చవచ్చిన తెఱంగున భక్షింపుఁ" డన నా నిశాచరాంగనలు కుపితలై యక్కాంతారత్నంబును బెదరించి కొంతతడవున కెల్లరును నిద్రాపరవశలైరి. అంత నవ్వనితాశిరోమణి తన దురవస్థకు విలపించుచుండ నాంజనేయుం డరుదెంచి నమస్కరించి, రామలక్ష్మణుల క్షేమంబును దాను వచ్చిన కార్యంబును నెఱింగింప, సీతాదేవి దనుజమాయ లేమో యని సంశయించుచుండ నంజనాసుతుండు రామాంగుళీయకంబు నొసంగె. వైదేహి దానిం గైకొనియానందాశ్రుపూరితనయనయై రామలక్ష్మణుల కుశలంబును బరమాదరంబున నడుగఁ బవననందనుండు. 23

సీ॥ 'మాల్యవంతంబున ♦ మహనీయు లున్న వా
రకలంకశీల! ని ♦ న్ననవరతముఁ
దలఁచి మనఃపరి♦తాపంబునొందుచు
నీజాడ లరయ వ♦నేచరులను
బంప నే నిచటికి ♦ వారిధి లంఘించి
వచ్చితి' నని తెల్ప ♦ వనజవదన
'పవననందన! నీవు ♦ పరమాప్తుఁడవు మాకు
నాయవస్థను రఘు♦నాయకునకు

తే॥గీ॥ విశదముగఁ దెల్పి రావణు♦వేగఁ గూల్చి
నన్నుఁ గొంపోవు మని చెప్పు ♦ నగచరవర!
రెండుమాసము లుందు నీ♦రీతి నిచట
నపుడు నను సంహరింతు రీ♦యసురు లనుచుఁ
దానవుల బాధలకు నిఁకఁ♦దాళ ననుము. 24

సీ॥ రామచంద్రునకు నేఁ ♦ బ్రేమ మ్రొక్కితి నను
మాసుమిత్రాసూతి ♦ నవఘశీలుఁ
నజ్ఞాని నగుచు నే ♦ ననరాని దుర్భాష
లాడిన ఫలిత మా♦నాఁడె గంటి
ననుమ యామాటల ♦ కాగ్రహింపక వేగ
యసురులఁ దునుమ ర♦మ్మనుము కరుణ'
ననుచు దుఃఖింప నా♦హనుమంతుఁ డూరార్చి
'తల్లి! నీ వందాక ♦ తడయ నేల?

తే॥గీ॥ నాభుజంబుల నెక్కుము ♦ నాథుకడకు
శీఘ్రముగ నిన్నుఁ గొంపోదుఁ ♦ జింత యేల?
యసురు లడ్డమువచ్చిన ♦ నాహవమున
శౌర్యమలర వధింతు! నో ♦ జనని నమ్ము.' 25

తే॥ గీ॥ అనఁగ వైదేహి హర్షించి ♦ 'యనిలతనయ!
నీవు తగుదువు గొనిపోవ ♦ నిక్కువముగ
నైన రఘుకుంజరుఁడె వచ్చి ♦ యసురకోట్ల
సమరమునఁ ద్రుంచి ననుఁ గొని ♦ చనుట మేలు. 26

తే॥ గీ॥ రామభూవరు శౌర్య మీ◆భూమి నెపుడు
ఖ్యాతినొందఁగవలయు నో◆ కపివరేణ్య!
అదియుఁగాక నే నన్యుని◆ నంట నొల్ల
మాత్మభావంబె నీకైన◆ మాన్యచరిత! 27

తే॥ గీ॥ అసురుఁ డానాఁడు మూర్ఛిత◆ నైన నన్ను
బలిమిఁ దోడ్తెచ్చె నిచటికిఁ◆ బ్లవగవర్య!
యబల నసహాయనైన నే◆ నతని నేమి
సేయఁజాలుదు నీవె యో◆జింపు దీని.' 28

వ॥ అనుచు రామనృపాలున కానవాలుగఁ దనశిరోమణి నొ
సంగ వాయుసూనుండు గైకొని యద్దేవికి నమస్కరించి
యాశీర్వాదంబులు వడసి. 29

క॥ 'వనచరసైన్యంబులతో
జననాథుఁడు వేగవచ్చి◆ శౌర్యం బొప్పన్
దనుజులఁ బోరిఁగొని పేర్మిను
గొనిపోవును జనని! నిన్నుఁ◆ గోరిక తీరన్.' 30

వ॥ అనుచు నూరార్చి యాసాధ్వీలలామ సెలవుఁ గైకొని వెడ
లి, తనయాగమనంబును రావణునకుఁ దెలుప నిశ్చితుండై,
సుందరోద్యానవనంబును ధ్వంసముసేయుచుఁ, ద న్నదిరిం
చిన వనపాలుర వధింప, నిశాచరు లుపలక్షించి దానవేం
ద్రున కెఱింగింప నతం డుగ్రుండై "యావ్వానరాధముని
బట్టితెం" డనుచుఁ బదివేల రాత్రించరుల నంప మరు
త్తనూజుండు భీషణాకారుండై. 31

క॥ తనశౌర్యము దీపింపఁగ
దనుజుల నందఱను మోఁది ♦ తరువులతోడన్
దన పిడికిటి గుద్దులతో
ననిఁ గూలిచి యార్చె నధిక ♦ హర్షం బొప్పన్. 32

వ॥ ఇత్తెఱంగున విజృంభించి, తన్నుఁ బట్ట నేతెంచిన మంత్రిసుతసప్తకంబును భంజించి, యక్షకుమారసహితంబుగా దనుజవర్గముం జెగటార్చి, దానవాధిపునిం గన నభిలషించి యింద్రజిత్తుచే విడువబడిన బ్రహ్మాస్త్రంబునకు బద్ధుండుఁగాఁగ నక్కపికుంజరుని నిశాచరవీరులు, నవరత్నవిచిత్రితంబును గాంచనమయంబును నైన రావణునాస్థానమండపంబునకుఁ గొనిపోవ, దశశిరంబుల మణికిరీటంబులు, వింశతికరంబులఁ గంకణంబులు, నంగదంబులును, రత్నహారంబులును వెలుంగ నమరనాథునిఁ గేరుచందంబునఁ బ్రకాశించుచున్న దైత్యవల్లభు నుపలక్షించి యాతనికి సద్బుద్ధిఁగఱుప యోజించుచుండ నారావణుండు రక్తాననుండై.

క॥ 'వనచర! నిన్నెవఁ డంపెను?
వనధిని లంఘించి వచ్చి ♦ భయ మించుకయున్
మనమున నొందక దానవ
ఘనపాలిత పురముఁ జొరఁగఁ ♦ గత మెద్ది' యనన్. 34

ఉ॥ రామనృపాలుసేవకుఁడ ♦ రావణ! నే ననిలాత్మజుండ శ్రీ
భామిని గాన వచ్చితిని ♦ పార్థివు నాజ్ఞను, నిన్నుఁ జూడఁగా
నే మదిఁ గోరి యిత్తరిని ♦ నీసుతు నస్త్రముచేతఁ జిక్కితిన్
భూమిజఁ గోసలేశునకుఁ ♦ బొందుగ నిమ్మని చెప్ప వచ్చితిన్.

సీ॥ ధర్మజ్ఞుఁడవు తపో♦ధనుఁడవు నీ విట్లు
పరమసాధ్విని జెఱఁ ♦ బట్టఁదగునె ?
మహిజను సామాన్య♦మగువఁగ నెంచితే
నీపాలిమృత్యువే ♦ యాపడంతి!
అర్కునకు లేశుశౌ♦ర్యంబు నెఱుంగవే
యబ్జసంభవశంక♦రాదులైన
నాహవంబున నమ్మ♦హామహు గెలువఁగ
జాలరు నమ్ము ని♦శాచరేంద్ర!

తే॥గీ॥ చెడుతలంపును విడనాడి ♦ సీత నిచ్చి
శరణుఁజొచ్చినఁ బ్రోచు ని♦క్ష్వాకుకులుఁడు;
నీచమతివౌచు విభవంబు ♦ నేల గూల్చు
కొనకు చెడకుము నామాట ♦ వినుము వినుము. 36

సీ॥ అని యుపదేశింప ♦ నసురేశుఁ డుగ్రుఁడై
'యిచ్చవచ్చినకతి ♦ నిచటఁ బ్రేలు
మర్కటాధము నిట ♦ మట్టువెట్టుం' డన
'దూతను జంపుట ♦ నీతి గాదు
చిత్తంబునకుఁ దోచు ♦ శిక్ష విధింపు మీ'
వనిరెమె విభీషణుం ♦ డంత నాతఁ
డనలముం దోఁకకు ♦ నంటించి విడువ నా
జ్ఞాపించె నపుడు దా♦నవులు వేఁగ

తే॥ గీ॥ తైలవస్త్రంబులను జుట్టి ♦ వాలమునకుఁ
గాల్చి విడిచిరి వనమున ♦ గాడ్పుచూలి

యనలదేవుని బ్రార్థింప ♦ నగ్నిశిఖలు
చల్లనైతోఁచె, నాతఁడు ♦ సంతసమున. 37

క॥ మేడల కెగురుచు దైత్యుల
వీడుల నన్నిఁటిని గాల్చి ♦ భీతిని బౌరుల్
గోడనుచు మొఱలు వెట్టఁగఁ
బాడుగ నొనరించి లంక, ♦ బాధోధిఁ జొచ్చెన్. 38

వ॥ అనలజ్వాలల నమ్మహోదధిం జల్లార్చుకొని, జరిగిన వృత్తాంతంబును వైదేహికి నివేదించి, యా సాధ్వీలలామ సెలవుఁ గైకొని వెడలి పయోధి లంఘించి, తనకొఱకు నిరీక్షించుచున్న వలీముఖులకు సమస్తవృత్తాంతంబు విశదీకరించి మాల్యవంతంబున కరిగి రఘువల్లభునకుఁ బ్రణామం బొనర్చించి. 39

ఆ॥ వె॥ కంటి నియత సీతఁ ♦ గంధి లంఘించి యా
దనుజగణములెల్లఁ ♦ దల్లడింప
లంకఁ గాల్చివైచి ♦ లలనాశిరోమణిఁ
దెచ్చినాఁడ ననుచుఁ ♦ దెలిపె నంత. 40

కం॥ జనకజ యంపిన రత్నముఁ
గనుఁగొని కాకుత్థ్సవరులు ♦ కడుదుఃఖితులై
వనచర శేఖరుఁ బొగడిరి
జననాథుఁడు కౌఁగిలించె ♦ సరగున నతనిన్. 41

ఉత్సా॥ అనిలతనయ! గోష్పదంబు♦నట్టు లబ్ధిదాఁటి యా
జనకతనయ నరసి దేవ♦శత్రుఁ గాంచి జంకకే

దనుజవరులఁ గూల్చి లంక ♦ దగ్ధమాచరించితే
ఘనబలాఢ్య! నీకుసాటిఁ ♦ గాన నీజగంబునన్. 42

వ॥ అనుచుఁ బొగడి శీఘ్రింబుగ వైరిమర్దనంబుసేయ నిశ్చ
యింప సుగ్రీవుఁడు మహాప్రసాదం బని, యంగద, హనుమ,
జ్జాంబవ, త్సుషేణ, నీలాదు లఱువది కోట్ల సేనానా
యకులను, సంఖ్యాతీతంబగు వానరసైన్యంబును గూర్చి
రణభేరి మోయింప రామలక్ష్మణులు శత్రుభంజనోత్సు
కులై వనచరానీకి సంతోష ధ్వానంబులతో వెడలి సముద్ర
తీరంబునకుఁ జనిరి. 43

కం॥ బృందారణ్యవిహారా!
నందునిముద్దులకుమార! ♦ నవనీతహారా!
కందర్పకోటిసుందర!
మందరధర! మేరుధీర! ♦ మధుసంహారా! 44

గద్యము

ఇది శ్రీమ ద్గుంటూరుపురీఖేల వేణుగోపాల వరప్రసాదకవితా
లబ్ధయు, శాండిల్యసగోత్రసంభవ మాచిరాజు సుబ్బరా
యార్య సౌభాగ్యలక్ష్మ్యంబికా తనూజయుఁ, గౌం
డిన్యసగోత్రోద్భవ దేచిరాజు రామచంద్రా
మాత్య సుగుణనికురుంబ శేషాంబాపేర్మైక
పుత్రి రామరాయాఖ్య ధర్మపత్నియు,
సుజనవిధేయయు నగు లక్ష్మీనరసమ్మ
నామధేయ విరచితంబైన శ్రీరామ
చరిత్రంబున సుందరకాండము.

శ్రీ

వేణుగోపాలస్వామినే నమః.

శ్రీరామచరిత్రము.

యుద్ధకాండము.

శ్రీ మానసమణిచోరా!
కామితమందార! భక్త ♦ కలుషవిదారా!
రామానుజ! యదువీరా!
కోమలహరినీలగాత్ర! ♦ కువలయనేత్రా! 1

వ॥ అవధరింపుము. 2

సీ॥ భానుకులోత్తముల్ ♦ భానునందను గూడి
వనచరసేనతో ♦ వనధికడకు
వచ్చి విడిసి రని ♦ వార్తాహరులు చెప్ప
దనుజేశుఁ డాలించి ♦ తన సచివుల
నేమి సేయందగు ♦ నిపు డన వారలు
శౌర్యంబు దీపింప ♦ సంగరమున

క్ష్మారుహచరులఁ జ♦క్కాడి యమ్మనుజుల
భువిఁ గూల్చి నీ కతి♦ముదముఁ గూర్తు
తే॥గీ॥ మింక నొందఁగ యోజింప ♦ నేల? మనము
త్రిభువనంబులు గెలిచియు ♦ దేవ! యిప్పు
డల్పనరునకు నామర్క♦టాధములకు
వెఱపు నొందఁగ నేల? యో♦వీరవర్య! 3

వ॥ అనుచు దశగ్రీవునకుఁ బ్రియకరంబుగ భాషింప విభీష
ణుం డాలింపనోపక.

సీ॥ 'అన్న! వీరల మాట ♦ లనుచితంబులుగాన
మెచ్చవలదు వీని ♦ మిత్రికులకుఁ
డలఘుపరితాపుఁడు ♦ నతనితో వైరముఁ
బూనిన భండన♦భూమి నిన్ను
బాంధవయుతముఁగ ♦ బరిమార్చు నిది నమ్ము
వైరంబు వీడి యా ♦ వనిత నిచ్చి
శరణుఁజొచ్చుట మేలు ♦ జానకీనాథుఁడు
కరుణాపయోరాశి ♦ కాచు నిన్ను
తే॥గీ॥ వినుము నామాట' లన దైత్య♦విభుఁ డనుజునిఁ
గోపమునఁ 'జూచి నావైరి♦గుణబలముల
నెల్లవేళలఁ బొగడుచు ♦ నుల్లమునకు
వెగటుఁ గలిగింతు వటుగాన ♦ వెడలు' మనియె. 5

వ॥ అంత నవ్విభీషణుండు తనమంత్రిచతుష్టయంబుతో గగన
మార్గంబున రఘువల్లభుకడ కరుదెంచి. 6

మ త్త॥ క్రూరదానవగర్వభంజన! ♦ కోసలక్షితిపాలనా !
వారిజా ప్తతనూజపోషణ ! ♦ వాలిదర్పవిశోషణా !
వారిజాసనఫాలలోచన♦వాసవామరతోషణా !
సారసేక్షణ ! సత్యభాషణ ! ♦ చారుకీర్తివిభూషణా!

చ॥ శరణని వేఁడువాఁడ నిను ♦ సాధుజనావన! పాపభంజనా!
తరణికులోత్తమా! వినుము ♦ దానవనాథునిసోదరుండ న
ద్ధరణిజ నీ కొసంగు మని ♦ దైత్యకు లేశున కేను జెప్పఁగన్
వరగుణసాంద్ర! నన్నతఁడు♦వైరమునన్విడనాఁడెఁ గావుమీ.

క॥ అని ప్రార్థించిన నచ్చటి
వనచరు లెల్లరును వైరి♦పక్షమువారిన్
మన మిపుడు నమ్మరా దన
జననాథుం డిట్టు లనియె ♦ శాంతాత్ముండై. 9

క॥ శరణాగతరక్షణమే
పరమంబగు ధర్మ మనుచు ♦ భావింతు, నిశా
చరవల్లభుఁడైనను నను
శర ణన రక్షింతుఁగాన ♦ సంశయ మేలా? 10

తే॥ గీ॥ అమలకారుణ్యదృక్కుల ♦ నతనిఁ జూచి
'సమరభూమిని రావణు ♦ సంహరించి
యసురపతిఁ జేతు ని' న్నని ♦ యభయ మొసఁగి
భీతిఁ బాపెను నృపతి వి♦భీషణునకు, 11

తే॥ గీ॥ యోజనశతంబు వైశాల్య ♦ మొప్పుచున్న
జలధి దాఁటుటకుపాయంబుఁ ♦ దెలియఁగోరి

దర్భశయనుఁడు నగుచు నా ♦ ధరణినాథుఁ
డంబుధిని వేఁడె మూఁడునా ♦ ళ్ళమలభక్తి. 12

సీ॥ వారాశి యేమియుఁ ♦ బ్రత్యుత్తరము నీయ
కున్న నారఘువీరుఁ ♦ డుగ్రుఁ డగుచు
నన్నలక్ష్యముసేయు ♦ నిన్ను బాణాగ్నిచే
నింకింతుఁ గనుఁగొను ♦ మిప్పు డనుచు
నొక్కశరము నేయ ♦ నుదధి మానవరూపు
నొంది వచ్చి, రమేశ! ♦ యుర్వినాథ!
క్షమియింపు మిఁక నన్ను ♦ గపివర్యు నలునిచే
సేతువు నిర్మించి ♦ శీఘ్రముగను

తే॥ గీ॥ శత్రుమర్దన మొనరింపు ♦ జానకీశ!'
యనుచు వినయమునను వేఁడి ♦ యమ్మహాను
భావు కరుణను గైకొని ♦ వనధి చనియె
నంతఁ గపులెల్ల రుత్సాహ♦వంతు లగుచు. 12

క॥ ధరణిని గల శైలంబులు
దరువులుఁ బెకలించి తెచ్చి ♦ దర్పము వెలయన్
శరధిని గిశులు వైవఁగఁ
దరుచరవర్యుండు నలుఁడు ♦ దారిని గట్టెన్. 13

వ॥ శతయోజనవిస్తీర్ణంబైన యమ్మహోదధికి సేతునిర్మాణం
బైదుదివసంబులకు సంపూర్ణంబుగా నలుఁడు, సేనానాయ
కుఁడై నడిపింపఁ గపిసైన్యంబుతో రామలక్ష్మణులు వారిధి
దాఁటి లంకానగరంబున కరిగి యంగదునిచే రాయబా

రంబు ననుప నాఁతడు దనుజాధిపు నాస్థానంబున కేగి రామ
భూకాంతుని వచనంబులుగా. 14

ఉ॥ "రావణ! నాఁడు భూసుతను ♦ రాజసువృత్తిని గాక దొంగవై
నీ విటు దెచ్చినందునను ♦ నే ననిసేయఁగ నెత్తివచ్చితిన్
గావున బుద్ధిఁదెచ్చుకొని ♦ కావరమున్ విడనాడి మైథిలిన్
బావనశీల నాకొసఁగి ♦ పాపముఁ గావ నమస్కరింపుమిా.

ఉ॥ జానకి నీయవేని యిఁక ♦ శౌర్యముఁ జూపుమువచ్చి చెచ్చెరన్
మానక. నాశరాగ్నుల న♦మాత్యతనూజహితానుజాళితో
దానవ! నిన్ను వేగ నని ♦ దగ్ధముచేసి మదీయభక్తు సు
జ్ఞాననిధిన్ విభీషణు ని♦శాచరవల్లభుఁగా నొనర్చెదన్." 16

తే॥ గీ॥ అనఁగ విని దైత్యవల్లభుం ♦ డాగ్రహమునఁ
బ్రళయకాలానలమురీతి ♦ భగ్గుమనుచు
'నంత మొందింపుఁ డివ్వాన♦రాధము' నని
యాజ్ఞ నొసఁగంగ, వేవేగ ♦ నంగదుండు. 17

తే॥ గీ॥ దనుజగణముల నురుమాడి ♦ ధరణినాథు
కడకు నరుదెంచి తెలిపె ర♦క్కసునిచర్య
రాఘవేశ్వరుఁ డది విని ♦ రౌద్రిఁడగుచు
దరుచరుల కాజ్ఞ నొసఁగె యు♦ద్ధమున కపుడు. 18

సీ॥ వానరు లుత్సాహ♦వంతులై ముట్టడి
వైవ నిశాచర♦వల్లభుఁడును
జతురంగబలముల ♦ సమరంబునకుఁ బంపె
రెండుపక్షములకు ♦ భండనంబు

ఘోరంబుగా నర్వ్యేఁ ♦ గోఁతిమూఁకలపైన
దనుజులు విడిచిరి ♦ ఘనశరములు
తనుచరానీకంబు ♦ తరువులు నగములు
గొని మోది దైత్యులఁ ♦ గూల్చి రవని

తే॥ గీ॥ భానుకులశేఖరులబాణ♦వహ్ని కపుడు
దనుజబృందంబు మిడుతలై ♦ దగ్ధమొంద
మేఘనాదుఁడు చనుదెంచి ♦ మేఘమండ
లమున నజుని వరప్రభా♦వమున డాఁగి. 19

వ॥ నిశాసమయంబున మాయాయుద్ధంబు సేయుచు వానరా
నీకంబును భీభత్సంబుఁ గావించి. 20

క॥ తన విక్రమంబు మెఱయఁగ
ఘననాగాస్త్రంబు నేసి ♦ కాకుత్స్థుల నా
దనుజపతిసుతుఁడు బంధిం
చెను వనచరసైన్యమెల్లఁ ♦ జింతింపంగన్. 21

క॥ సంతసమున నాతఁడు దివి
జాంతకు సన్నిధికిఁ బోయి ♦ జయముం దెలుపన్
సంతోషించెను రావణుఁ
డంతట ఘనబలుఁడు పన్న♦గాంతకుఁడు వడిన్. 22

తే॥గీ॥ భూరిపన్నగబద్ధులై ♦ పుడమిఁ గూలి
కపివరేణ్యులు కాపాడఁ ♦ గాంతిఁ దూలి
యున్న రవికులతిలకుల♦సన్నిధాన
మునకుఁ జనుదెంచి భంజించె ♦ భుజగములను. 23

ఆ॥వె॥ భానుకులజు లపుడు ♦ బంధవిముక్తులై
మూర్ఛఁదేఱి యధిక♦మోద మొంది
వైనతేయుఁ గాంచి ♦ వందన మొనరించి
యనఘ! మమ్ముఁ గాచి ♦ తనుచుఁ బొగడ. 24

కం॥ గరుడుఁడు సంప్రీతుండై
తరణికులోత్తముల సెలవుఁ ♦ దాఁ గొని చనియెన్
దరుచరులు హర్ష మొందిరి
ధరణీశులకుశలముఁ గని ♦ దైత్యగణంబుల్. 25

సీ॥ తల్లడ మొందుచు ♦ ధనువులతో శర
వర్షంబుఁ గురియింపఁ ♦ బర్వతములు
భూరుహంబులు గొని ♦ మోదుచు నని సేసి
యసురులఁ దెగటార్చి ♦ రద్రిచరులు
రామలక్ష్మణులశ♦రంబులచే భువిఁ
గూలె నిశాచర♦కోటి యపుడు
ధూమ్రాక్షునాముని ♦ దునిమె గాడుపుపట్టి
వజ్రదంష్ట్రుని దున్ంచె ♦ వాలిసూనుఁ
తే॥గీ॥ డతిబలుఁ డకంపనుని జంపె ♦ ననిలసుతుఁడు
నీలుఁడు ప్రహస్తనాముని ♦ నేలఁ గూల్చెఁ
గుంభదైత్యుని బొలియించెఁ ♦ గోతిరాజు
దనుజనాథుఁడు మనమునఁ ♦ దల్లడిల్ల.

వ॥ ఇవ్విధంబునఁ దన చమూపతులును, బంధు, మిత్రా, మాత్య, భృత్యవర్గంబును సంఖ్యాతీతంబుగ రణహతుల

గుచుండ రావణుఁడు విషణ్ణమానసుండై, తన యనుజన్ముండును, పరాక్రమంబునఁ దనకు సముండును నైన కుంభకర్ణుని మేల్కొలుప నాజ్ఞాపింపఁ బరిచారకులు, తొల్లి విరించినిగూర్చి తపం బొనర్చి యద్దేవుండు ప్రత్యక్షుండై వరంబు వేడు మన, నంతకు మున్నె వానిబాధలకు సహింపనోపక తల్లడిల్లుచున్న బృందారకుల ప్రార్థనచే సరస్వతి వానివాక్కునఁ బ్రవేశించి నిదుర కావలయు నని పలికింపఁ గమలాసనుం డవ్వరంబు నొసంగిన కారణంబున నిరంతరనిద్రాసక్తుండై యోజనైకవిస్తీర్ణంబగు రమణీయ గుహాంతరంబున హేమపర్యంకంబునఁ బరుండి గాఢనిద్రాపరవశుండై యున్న ఘటకర్ణునికడ కేగి సీసముఁ గరఁగి నాసికాకర్ణరంధ్రంబులఁ బోసియు, గజాశ్వనివహంబులచేఁ ద్రొక్కించియు ననేకప్రయత్నంబులు సలుపఁ గొంతవడి కాతఁడు మేల్కని యగ్రజుపాలికిఁ బోయి సమస్తవృత్తాంతంబు విని "అన్నా! సీత నిచ్చుటయే సమంజసం" బని సదుపదేశంబు సేసి, యాతఁ డందుల కాగ్రహింప సమరోత్సాహుండై వెడలి తన కడ్డువచ్చిన వానరులనెల్లర మ్రింగుచుఁ గపిసైన్యంబును భీభత్సంబు సేయుచుండ రఘుకుంజరుం డానిశాచరపైని నెదుర్కొని. 27

ఆ॥వె॥ కుంభకర్ణ రమ్ము! ♦ కుంభిని నినుఁగూల్చి,
దివిజబృందములకు ♦ దిక్పతులకుఁ

బ్రియముఁగూర్తు ననఁగ ♦ భీకరదనుజుఁడు
సింహగర్జనంబు ♦ సేసి పోరె. 28

ఉత్సా॥ దనుజనాథుసోదరుండు ♦ దర్పమలర శూలమున్
గొని రణంబు సేయ నెదిరి ♦ కోసలక్షితీశుఁడున్
ఘనశరంబు లేసి నఱికి ♦ కాలుసేతు లంతటన్
వనజసంభవాస్త్రమునను ♦ వసుధఁగూల్చె నాతనిన్. 29

తే॥ గీ॥ ఘనబలుం డతికాయుఁడు ♦ దనుజనాథు
తనయుఁ డది గాంచి క్రుద్ధుఁడై ♦ యని యొనర్ప
పావకాస్త్రంబుచేఁ గూల్చె ♦ వసుధ నతని
రాముతమ్ముఁడు, పిదప నా ♦ రావణుండు. 30

తే॥ గీ॥ ఆత్మఁ జింతించి యనికి నిం♦ద్రారి ననుప
మేఘముల డాఁగి వాఁ డతి♦లాఘవముగ
నస్త్రజాలంబుఁ బఱపుచు ♦ నద్రిచరుల
నర్కకులజుల నొప్పించె ♦ నాహవమున. 31

క॥ దనుజపతిసూనుఁ డానిశి
వనజభవాస్త్రంబు నేసి ♦ వనచరచయమున్
ఘనశూరుల దాశరథుల
నని గూలిచి చనియె నధిక♦హర్షముతోడన్. 32

సీ॥ అజమంత్రపఠనమా♦హాత్మ్యంబుచే జాంబ
వద్విభీషణులును ♦ వాయుసూనుఁ
డస్త్రబద్ధులు గాక ♦ యవని మూర్ఛితులైన
భాస్కరవంశదీ♦పకులఁ గాంచి

దుఃఖించి జాంబవం♦తుఁడు వల్కె నీరీతిఁ
'కైలాస ఋషభశృం♦గములనడుమ
నోషధిపర్వత ♦ ముండును సంజీవ
కరణాది యోషధుల్ ♦ గల వచటను

తే॥ గీ॥ భానుఁ డుదయింపకుండఁగ ♦ వానిఁ దెచ్చి
మూరుకొనఁ జేయ నెల్లరు ♦ మూర్ఛఁ దేఱి
బ్రదుకఁగల" రన నుప్పొంగి ♦ పవనసుతుఁడు 33
పోయి వేగంబుతో గిరి♦వరముఁ జేరి.

ఆ॥ వె॥ ఓషధులను వెదకు♦చున్న జాగగు నని
పర్వతమును దెచ్చెఁ ♦ బ్రభువుకడను
దశరథాత్మజులును, ♦ దరుచరగణము లా 34
గాలి సోఁక లేచి ♦ కపివరేణ్యు.

క॥ వినుతించిరి హర్షముతో
వనచరశేఖరుఁడు మఱలఁ ♦ బర్వతమును దాఁ
గొనిపోయి నిలిపి వచ్చెను
దినకరుఁ డుదయింపకుండ ♦ దివిజులు మెచ్చన్. 35

క॥ తనకులజులు దాశరథులు
ఘనశూరులు బ్రదికి రనుచుఁ ♦ గమలాప్తుండున్
మనమున నుప్పొంగుచుఁ దాఁ
గనవచ్చె ననంగఁ బొడమె ♦ గగనతలమునన్. 36

క॥ అంతట వానరులెల్లరు
సంతోషధ్వానములను ♦ సలుపఁగ దనుజుల్

సంతాపచిత్తు లగుచును
బంతంబున మఱలఁ బోరి ♦ వసుమతిఁ ద్రెళ్ళన్. 37

క॥ తనవారల మరణమునకు
దనుజేశునిసుతుఁడు వగచి ♦ తన జయమునకై
ఘనమఖముఁ జేయఁబూనఁగ
దనుజారాతి యముఁ డనియె నిట్లు ♦ ధరణీశునితోన్. 38

సీ॥ అర్కవంశోత్తమా! ♦ యాగ మీడేరిన
దనుజేంద్రసుతుఁ జంపఁ ♦ దరము గాదు
కావున వేవేఁగ ♦ క్రతువు భంగముఁ జేయఁ
గపిచయంబులను లక్ష్మణుని శూరు
నంపు నావెంబడి ♦ నన రాముఁ డనుజన్ము
దీవించి పంపెను ♦ దివిజవైరి
యజ్ఞంబుకడకు వా ♦ రరుగ నిశాచరుల్
చండయుద్ధముఁ జేసి ♦ సమసి రపుడు

తే॥గీ॥ సవనభంగమునకు మదిఁ ♦ జాల వగచి
దైత్యపతిసూనుఁ డని సేయఁ ♦ దరణికులుఁడు
పటుతరాస్త్రంబు లేసిద ♦ ర్పంబుఁ బాపి
యైంద్రినామాస్త్రమునఁ గూల్చె ♦ నతని నవని. 39

వ॥ అప్పుడు బృందారకసందోహం బమందానందంబున లక్ష్మణుని గీర్తించుచుఁ బుష్పవర్షంబుఁ గురియించి రంత నా రాక్షసేశ్వరుం డింద్రజిత్తునకై విలపించి రణభూమి కరుదెంచి వానరబలంబుల నురుమాడి విభీషణునితోఁ

బోరుచుండ సౌమిత్రి యాతని రక్షింపఁ దా నడ్డవచ్చి
యనిసేయ రావణుం డొక్క మహాశక్తిని బ్రయోగించి
యా శూరోత్తముని మూర్ఛనొందింప రఘుకుంజరుండు
నిశాచరాధిపు నెదుర్కొని నిశితసాయకంబులు ప్రయో
గింప నాతం డోర్వఁజాలక నిజమందిరంబునకుఁ బలాయి
తుండయ్యె. అంత నా రామచంద్రుండు దుఃఖాతిశయం
బునఁ దమ్మునిపయింబడి. 39

సీ॥ హా! శౌర్యనిధి! సుగుణాకర! సుచరిత్ర!
భానువంశోత్తమ! ♦ భానుతేజ!
యనుజ! నీ వతిభక్తి ♦ నడవికి నాతోడ
నరుదెంచి శ్రమపడి ♦ యనవరతముఁ
జిత్తవృత్తి నెఱింగి ♦ సేవించువాఁడవు
నేఁ డెడఁబాయఁగ ♦ నిన్ను విడిచి
మనఁజాలననుచు న ♦ మ్మనుజేసుఁ డడలఁగఁ
గపివర్యు లూరార్చి ♦ గాడ్పుసుతునిఁ

తే॥ గీ॥ బంప నాతఁడు నోషధి♦పర్వతమును
దెచ్చె నోషధిమహిమను ♦ దివ్యతేజుఁ
డగుచు సౌమిత్రిలేవఁగ ♦ నవనినాథుఁ
డనుజు నాలింగనముఁజేసె ♦ నతిముదమున. 40

ఆ॥ వె॥ పవనతనయ! మాకుఁ ♦ బరమోపకారముల్
సేయుచుందు విట్లు ♦ చింతదీర
నీవుగాక యొరులు ♦ నేర రీగతిఁ జేయ
ననుచుఁ గౌఁగిలించె ♦ నవనిధవుఁడు. 41

వ॥ అంతఁ దరుచరానీకంబు సంతోషధ్వానంబులు సలుప నిశాచరగణంబు సమరంబున కుపక్రమించె నాసమయంబున దశగ్రీవుని పట్టమహిషియగు మండోదరి వల్లభునికడ కరుదెంచి భక్త్యాతిశయంబున సాష్టాంగదండప్రణామంబు లొనరించి. 42

సీ॥ 'దనుజేంద్ర! మనవిని ♦ దయతోడ నాలింపు
మనవారలెల్లరు ♦ మడిసి రకట!
మును విభీషణుమాట ♦ వినవైతి వీరితిఁ
బుత్త్రులెల్లరు రణ♦భూమిఁ దెగిరి
మనుజుఁడు గాఁడు రా♦మనృపాలుఁ డాచక్రి
దైత్యమర్దన సేయ♦ధరణిఁ బుట్టె
నిఁకనైన నాసాధ్వి ♦ ఇనకులేశున కిచ్చి
శరణుఁజొచ్చుట సమం♦జస' మనంగ
తే॥గీ॥ రావణుఁడు వల్కెఁ 'బ్రేమచే ♦ రమణి యిట్లు
చెప్పెదవుగాని నే నది ♦ చేయనొల్ల
పౌరుషము వీడి ధరణిని ♦ బ్రదుకు కంటె
రాముచేఁ జచ్చుటయె మేలు ♦ రాజవదన! 44

వ॥ తొల్లి కమలసంభవుఁగుఱించి తప మాచరించి వరదాన సమయంబున, సుర, గరుడ, గంధర్వ, యక్ష, రాక్షసాదులచేఁ జావకుండఁ గోరి, నర, వానరుల నలక్ష్యంబున నడుగనైతి; నక్కారణంబునఁ గీడువాటిల్లె! నీ విఁక విచారము నొందక ధైర్యము నవలంబింపు, మనుచు నా

సాధ్వి నూరార్చి, మణిప్రభాభాసితంబైన స్యందనంబు నధిరోహించి, వేత్రిహస్తులు తనశౌర్యంబును గీర్తింప సంగ్రామంబున కరుదేర రఘుకుంజరుం డాతని నెదుర్కొని రోషావేశంబున. 44

తే॥గీ॥ అజుఁడు వరమీయ నీవు మ♦దాంధ్యమునను
శూరుఁడ వటంచు బాధించి ♦ సురగణముల,
బలిమి నిర్జరకాంతల ♦ భంగపఱచి,
ఘనపతివ్రత వైదేహిఁ ♦ గపటవృత్తి. 45

తే॥గీ॥ పట్టితెచ్చిన కల్మష♦ఫలము నెల్ల
శీఘ్రముగ నాదు బాణాగ్ని♦శిఖలచేత
నిన్నుఁ గుడిపింతు రావణా! ♦ నేఁ డిచటికి
వనజభవుఁ డడ్డువచ్చిన ♦ వదల ననియె. 46

తే॥గీ॥ శౌర్యమెంతయు నీవు చా♦తుర్యముగను
మాటలనె చూపనేల? పో♦రాటమునను
నీబలముఁ జూపు మిఁక రజ♦నీచరేశు
ఘనశరాగ్నుల నోర్చు మీ ♦ వనియె నతఁడు. 47

వ॥ అంత నయ్యిరువురు రోషపరవశులై యాహవంబున కుపక్రమింప బృందారకు లుపలక్షించి, రథస్థుండైన రావణునితో భూమిస్థుండై కాకుత్స్థతిలకుం డని సేయు టనుచితం బని దేవేంద్రుఁడు మాతలిసారథ్యంబగు తనస్యందనంబు ననుప రామనృపాలుండు దాని నధిరోహించి సమరంబు సేసె నప్పుడు. 48

పంచ॥ సురాసురుల్ వనేచరాళి ♦ చోద్యమొందిచూడ నా
ధరాత్మజామనోహరుండు ♦ దైత్యరాజవీరుఁడున్
బరాక్రమంబు భాసిలంగ ♦ భండనంబు సేయఁగా
ధరాధరద్వయంబు పోరఁ ♦ దాఁకినట్లు కన్పడెన్. 49

చ॥ జయమగుఁగాక! రామునకుఁ ♦ జండపరాక్రమకీర్తిశాలికిన్
జయమగుఁగాక! యాధరణి ♦ జాసతిమానసకంజవర్తికిన్
జయమగుఁగాక! యుత్తజని ♦ సత్త్వగుణాన్వితచక్రవర్తికిన్
జయమగుఁగాక! యంచపుడు ♦ స్వాంతములన్ జపియించిరెల్లరున్

సీ॥ అతిలాఘవంబుగ ♦ నసురవల్లభుఁ డేయు
సాయకచయముల ♦ శౌర్యధనుఁడు
రామభూనాథుండు ♦ రయమునఁ దునుముచు
దానవవిభునిపైఁ ♦ దనశరాళిఁ
బఱప దైత్యేంద్రుఁడా ♦ బాణజాలంబుల
ఖండించి పోరాడు ♦ చుండఁ, బిదప
దశరథసూనుండు ♦ తనఘనాస్త్రముల చే
దనుజేశుకరములుఁ ♦ దలలు నఱికి

తే॥ గీ॥ మఱల మొలువఁగఁ గనుఁగొని ♦ మనుజవిభుఁడు
మఱల మఱలను దునుముచు ♦ మఱల మొలువ
విసుఁగు నొందుచు నిది యేమి ♦ వింతయనుచుఁ
జేయుకార్యంబుఁ గానక ♦ చింతనొంది. 51

సీ॥ పార్థివుం డంతట ♦ బ్రహ్మాస్త్రమును దైత్య
వీరు నురమునాట ♦ విడువ వేఁగ

యగ్నిశిఖలతో మ♦హాప్రకాశంబుతో
నరుదెంచి యసురేశు ♦ నురముఁ జీల్చి
భువిఁగూల్చి నది గాంచి ♦ భూరిసంతృప్తితో
నమరగణములు రా♦మావనీశుఁ
గొనియాడి ప్రీతిని ♦ గుసుమవర్షంబులు
గురియించి రప్పుడు ♦ కోర్కెదీర

తే॥ గీ॥ ముజ్జగంబులు హర్షించెఁ ♦ బుడమిఁదెగిన
దైత్యపతిఁ జేరి యాతని♦తరుణులెల్లఁ
బలువిధంబుల విలపింపఁ ♦ బార్థివుండు
దయను మృదువచనముల నో♦దార్చి పిదప. 52

తే॥ గీ॥ దీనుఁడై కనువగచి చిం♦తించుచున్న
రావణానుజు నూరార్చి ♦ రామవిభుఁడు
'ప్రేతకార్యం బొనర్పుమీ ♦ ప్రీతి' ననిన
నట్లొనర్చె విభీషణుం ♦ డగ్రజునకు. 53

క॥ జనపతి లంకాపురికిన్
దనుజోత్తము నధిపుఁ జేసి ♦ తనవిజయంబున్
జనకజకుఁ దెలుపనంపఁగ
ననిలాత్మజుఁ డేగి మ్రొక్కి ♦ నవనీసుతకున్. 54

క॥ 'జననీ! విజయము నొందెను
జననాథుం, డింక నీవు ♦ సంతోషముతో
మనుజేశునిసన్నిధికిం
జనుదెమ్మనఁ బొగడె నిట్లు ♦ జనకజ యతనిన్. 55

ఆ॥ వె॥ 'అబ్ధి దాఁటివచ్చి ♦ యరసి నావార్తను
బార్థివునకుఁ దెలిపి ♦ ప్లవగవర్య!
నన్నుఁ గాచినాఁడ ♦ వెన్నిజన్మములకు
నీఋణంబుఁ దీర్ప ♦ నేర' ననియె. 56

తే॥ గీ॥ 'జనని! మీదాసుఁడనుగాన ♦ సన్నుతింప
వలదు'ని న్నింతకాలము ♦ పలువిధముల
బాధఁ బెట్టిన యీదైత్య♦భామినులను
సంహరించెద' ననెఁ దరు♦చరవరుండు. 57

తే॥ గీ॥ 'అసురనాథునను జ్ఞ నీ ♦ యతివ లపుడు
బాధ పెట్టిరి న న్నిఁక ♦ వార లేమి
సేయఁజాలరు గావున ♦ శిక్షసేయఁ
బూనవల' దని చెప్పె నా ♦ పుణ్యశీల. 58

వ॥ పిమ్మట విభీషణుసతియగు సరమ సీతాదేవిని దివ్యవస్త్ర
భూషణాలంకృతంజేయ హనుమద్విభీషణాదు లందలంబున
నెక్కించికొని శ్రీరామచంద్రుని సన్నిధానంబునకుఁ
గొనిపోవ నా సాధ్వీలలామ హర్షశోకములచే హృద
యము తల్లడిల్లుచుండ నేత్రద్వయంబున బాష్పంబు లొలుక
నరుదెంచి, నిజవల్లభునిచరణాంభోరుహములకు నమస్క
రింపఁబోవ నమ్మహామహుండు వారించి. 59

సీ॥ 'అవనీసుతా! విను ♦ మంటరా దిఁక నీవు
నాచరణములు; దా♦నవవిభుండు
తరుణుని గొనిపోవ ♦ దశరథసూనుండు
శౌర్యహీనుఁడు గాన ♦ సతిని విడిచె

ననుచు ధరాజను ♦ లపహసించెద రని
రణమునఁ గూల్చితి ♦ రాక్షసేంద్రు
బలవంతమున నీవు ♦ పరుని గేహంబున
నిన్నాళ్లు వసియింప ♦ నీధరిత్రి

తే॥గీ॥ జనము శంకింపరా నిన్ను ♦ జనకతనయ!
యసురుఁ డపవిత్రితను గూర్పఁ ♦ డనుచు నిపుడు
నమ్మ నేరీతిఁ జెల్లును ♦ నాకుఁ, గాన
నిచ్చవచ్చిన తావున ♦ కేగు' మనిన. 60

క॥ జనకజ సంతాపముతో
మనమున దుఃఖించుచున్న ♦ మఱఁదికి ననియెన్
'జనపతి విడనాడుటచే
మననొల్లను ధరణి నింక ♦ మనుకులతిలకా! 61

చ॥ అనలమునందుఁ జొత్తు నిపు ♦ డగ్నిని బేర్పు 'మనంగ దీనుఁడై
దినకరవంశశేఖరుఁడు ♦ ధీనిధి లక్ష్మణుఁ డన్నఁ గాంచి యా
జనపతియాననంబునను ♦ శాంతిని గానక వహ్నిఁ బేర్చఁగా
ననలునకున్ ధరాపతికి ♦ నాసతి భక్తిని మ్రొక్కి యిట్లనెన్.

క॥ 'మనమున శ్రీరఘువల్లభు
ననయముఁ బాయని సుశీల ♦ నని దివిజులు, నీ
యిన శశి తారాదులు నెఱిఁ
గిన నను రక్షించుఁగాక ♦ కృప దహనుండున్. 63

ఆ॥వె॥ చల్లఁదనము నొసఁగి ♦ సంతాపమును బాపి
కరుణఁజూపి నన్నుఁ ♦ గాచుఁగాత

మనలదేవ! నాకు ♦ నభయ మి' మ్మనుచు నా
యగ్నియందు దుమికె ♦ నమలచరిత. 64

క॥ వనచరులు దానవులు న
వ్వనితామణిం గాంచి భీతి ♦ వడకుచు నుండన్
వనజాసనాది దివిజులు
ననలుండు ప్రత్యక్షమైరి ♦ యపు డమలకృపన్. 65

తరల॥ అసిగదాదరచక్రహస్త! మ♦హానుభావ ! జగత్పితా !
యసురగర్వతమఃపతంగ! భ♦వాబ్ధిపోత ! శుభప్రదా!
బిసరుహాలయమానసాంబుజ♦భృంగ! మానిగణస్తుతా!
వసుమతీవర! భక్తవత్సల! ♦ భర్మచేలసుభాసురా! 66

ఉ॥ రామ! సుధాబ్ధిధామ! ఖల♦రావణదర్పవిరామ! వారిద
శ్యామ! దినేశవంశకల♦శార్ణవసోమ! గుణాభిరామ! శ్రీ
భూమిజపుణ్యశీల నిఁక♦మోదమువీూఱఁ బరిగ్రహింపుమా
యీామహిళాశిరోమణిని♦నివ్విధి సేయఁగ నీకుఁ జెల్లునే. 67

ఆ॥ వె॥ పూతచరితసుమ్ము ♦ భూపుత్రి యీసాధ్వి
యసురనాథువలన ♦ నధికబాధ
లనుభవించుచుండి♦యైన నిన్నే సుదిఁ
దలఁచుచుండె రామ! ♦ దలక కెపుడు.' 68

క॥ అని యమరులు ప్రార్థింపఁగ
జనవిభునకుఁ బ్రీతి నొసఁగె ♦ సాధ్వమఃశి నా
యనలుం, డంతట రాముఁడు
కనుగవ బాష్పంబు లొలుకఁ♦గా నిట్లనియెన్. 69

క॥ 'జనకజపావనశీలము
మనమున నా కెఱుకయైన ♦ మహి నెల్లపురుల్
జనములు శంకించెద రని
యనలముఁ జొరఁజేసినాఁడ ♦ నందఱు చూడన్. 70

సీ॥ ఈసాధ్వి వరశీల ♦ మీధరిత్రిని నెఱిఁ
బ్రఖ్యాతమగు సుర ♦ ప్రముఖులార !'
యనియె రఘూద్వహుం ♦ డంత నాదశరథ
మేదినీకాంతుఁడు ♦ మింట నిలిచి
'పరమపతివ్రత ♦ వైదేహి'యని తెల్ప
రామలక్ష్మణులును ♦ భూమిజయును
నానందపరవశు ♦ లగుచు రాజేంద్రున
కతిభక్తిఁ బ్రణమిల్లి ♦ రానృపాలుఁ
తే॥గీ॥ డాత్మజులఁ గౌఁగిలించి యా ♦ సౌఖ్య మొసఁగి
నాహవంబునఁ జెగిన యా ♦ యమరిచరులఁ
బాంధవునికోర్కె దివిజులు ♦ బ్రతుకఁ జేసి
యమరలోకంబు కేగి రా ♦ యన్నపుత్రోడ. 71

వ॥ పిమ్మట విభీషణుండు ముకుళితహస్తుండై. 72

సీ॥ కోసలాధిప! యిటఁ ♦ గొన్ని దినంబులు
వసియింపుఁ డని వేడ ♦ వసుమతీశుఁ
డబ్దముల్ పదునాలు ♦ గయ్యెఁ గావున నెక
భరతుఁ డమోఘ్యాగ్నిఁ ♦ బరితపించు

నొక్కదినంబైన ♦ నుండ రాదని చెప్పి
దనుజవల్లభునిచే ♦ వనచరులకు
బహుమతు లిప్పించి ♦ భక్తి విభీషణుం
డొసంగఁ బుష్పకము నా ♦ యుర్విధవుఁడు

తే॥ గీ॥ ధరణినందన, సౌమిత్రి, ♦ దనుజగణము
కపులు రా నెక్కి గగనమా♦ర్గమునఁ జనుచు
హర్షపూరితమానసుం ♦ డగుచు సతికి
విశదముగఁ దెల్పె నచ్చటి♦వింతలెల్ల. 73

సీ॥ 'సీత! యిదిగో చూడు ♦ సేతువు దీనిని
గపులు నిర్మించిరి ♦ ఘనత మెఱయ
దర్భతల్పుఁడనైతిఁ ♦ దరళాక్షి! నే నిట
నంబుధిగర్వంబు ♦ నడచునప్పు
డదిగో వీక్షింపుమీ ♦ యక్కజురాజ్యంబు
కిష్కింధ యిచ్చటఁ ♦ గీశవర్యు
వాలిని గూల్చితి ♦ వనజాక్షసూను నేఁ
బొడగన్న ఘనబుశ్య♦మూకనగము

తే॥ గీ॥ భూషణములను గంటిఁ బూఁ♦బోఁడి! యిచట
మాల్యవంతంబుఁ గనుము ల♦క్ష్మణునితోడ
వర్షసమయంబుఁ గడపితి ♦ వనజవదన!
యచట నిన్నుఁ దలంచుచు ♦ నతిభరమున.' 74

వ॥ అనుచు నద్దేవికి సమస్తవృత్తాంతంబు విశదీకరించుచు భర
ద్వాజాశ్రమంబున విమానంబు డిగ్గి, పరమాహ్లాదంబున

నత్తాపసోత్తముం డొసంగిన సత్కారంబులఁ గైకొని, తమయాగమనవృత్తాంతంబును, రావణాదిరాక్షసవధప్రకారంబును భరతున కెఱింగింప నాంజనేయుం డనుపమవీరోత్తముండు వాయువేగంబునఁ జని. 75

సీ॥ మునివేషధారియై ♦ భూమీశుపాదుకా
ద్వయమును బూజించు ♦ భరతుఁ గాంచి
రామసందేశంబు ♦ సామీరి తెలుపఁగ
భరతుఁడు సంతోషభరితుఁ డగుచుఁ
బవననందనునకు ♦ బహుమాన మొసఁగెను
రమణీయరత్నహా♦రములఁ బ్రీతి
శత్రుఘ్నుఁ డుప్పొంగి ♦ సంతోషవార్తను
మాతల కెఱిఁగింపఁ ♦ బ్రీతలైరి

తే॥గీ॥ పీట శుభవార్తఁ జాటింప ♦ వినుచుఁ బ్రజలు
పరమహర్షంబు నొంది రా ♦ ప్రభునిఁ దలఁచి
పుర మలంకార మొనరింప ♦ భరతుఁ డపుడు
సేవకుల కానతిచ్చెను ♦ చిత్త మలర. 76

సీ॥ పచ్చలపందిళ్లు ♦ బాటల విలసిల్ల
మాణిక్యతోరణ♦శ్రేణు లొప్పె
భరతశత్రుఘ్నులు ♦ బంధుమిత్రులతోడ
నెదురేగి కనుఁగొని ♦ యినకులేశు

చరణంబులను వ్రాలి ♦ జనపతి వారల
నాలింగనముఁ జేసి ♦ యాదరమున
నందఱ కుశలంబు ♦ నరయుచు సాకేత
పురముఁ బ్రవేశింపఁ ♦ బురజనములు
తే॥గీ॥ హర్షమునఁ బొంగి కర్పూర♦హారతుల నొ
సంగఁ బ్రీతిని గైకొని ♦ సత్వరముగ
రాజమందిరమును జేరి ♦ రమణితోడఁ
దల్లులకు మ్రొక్కె వారల♦యుల్లమలర. 77

వ॥ అనంతరము సీతారామలక్ష్మణుల వనవాసవృత్తాంతంబు సవిస్తరంబుగ నాకర్ణించి, సమస్తజనంబులుఁ గన్నీరువిడచుచు సీతాదేవిపాతివ్రత్యమహిమంబును వేనోళ్లఁ గొనియాడి; రంతట వసిష్ఠాది పరమమునీంద్రులు తెల్పఱచిన శుభముహూర్తంబున శ్రీరామభద్రుండు సకలజననయనానందకరంబుగ సామ్రాజ్యాభిషిక్తుండై, విభీషణాది దానవులను సత్కరించి లంకానగరంబున కనిపి, సుగ్రీవాది వానరులకు బహుమానంబు లొసంగి కిష్కింధాపురంబున కనిపి, యవక్రవిక్రమక్రమంబున వసుధాపాలనంబు సేయుచు.

సీ॥ దయచేతఁ బ్రజలను, ♦ దానంబులను విప్ర
వరుల, మఖంబుల ♦ సురగణముల,
గురుజనంబుల భక్తి♦గూర్మి నీదమ్ములఁ,
బ్రీతి బాంధవులను, ♦ ప్రియ సతిని,

దర్పణంబులచేతఁ ♦ దమపితృగణములఁ
దృప్తులఁజేయుచు ♦ దిశలయందుఁ
దనకీర్తిఁ భాసిల్ల ♦ ధర్మదేవత నిల
నాల్గుపాదంబుల ♦ నడువఁజేసె

తే॥ గీ॥ సమ్మహీనాథు గొలిచి వ♦ర్ణాశ్రమాది
ధర్మతత్పరులగుచు నా♦ ధరణిజనము
లీతిబాధల దుర్జన♦భీతి నెపుడు
భువి నెఱుంగక యుండిరి ♦ మోదమలర. 79

ఉ॥ శారదచంద్రకుందఘన♦సారవిరాజితకీర్తిసాంద్ర! కాం
తారవిహార! దైత్యబలి♦దర్పవిదారణ! సన్మునిమానసాం
భోరుహచంచరీక! ఫణి♦భూషణచాపవిఖండనోత్సుకా!
నీరదనీలగాత్ర నను ♦ నీకృపఁ గావుము రామభూవరా. 80

ఉత్సా॥ మంగళంబు రామునకును ♦ మాన్యచరిత సీతకున్
మంగళంబు లోకములకు ♦ మానసమునఁ గోరెదన్
మంగళాంగుఁ డెపుడు మహికి♦మంగళమును గూర్చెడిన్
మంగళంబు లొసఁగుఁగాక! ♦ మాకు రాముఁ డీభువిన్.

క॥ రామునిచరితముఁ జదివిన
భూమిని సౌఖ్యంబు రామ♦భూవరుఁ డిచ్చున్
స్వామి జయమును గృప నెప్పుడు
కామితముల నొసఁగ జనుల ♦ కలుషముఁ బాపున్. 82

గద్యము

ఇది శ్రీమద్గుంటూరుపురీఖేల వేణుగోపాల వరప్రసాదకవితా
లబ్ధయు, శాండిల్యసగోత్రసంభవ మాచిరాజు సుబ్బరా
యార్య సౌభాగ్యలక్ష్మ్యంబికా తనూజయుఁ, శాండి
న్యసగోత్రోద్భవ దేచిరాజు రామచంద్రామాత్య
సుగుణనికురుంబ శేషాంబా ప్రేమైక పుత్ర
రామరాయాఖ్య ధర్మపత్నియు, సుజనవిధే
యయు నగు లక్ష్మీనరసమ్మ నామధే
యవిరచితం బైన శ్రీరామచరిత్రం
బున యుద్ధకాండము,
సర్వంబును సంపూర్ణము.

శ్రీ సీతారామార్పణమస్తు.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA129B147
పుస్తకం పేరు	శ్రీ రామ చరిత్రము
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	109
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	SOWMYA
పేజీలు విడదీసినది	SOWMYA
స్కాన్ చేసినది	S. [illegible]
పరీక్ష చేసినది	SANDHYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good